ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 23, మార్చి 2023 16 పేజీలు



16లో...

# ప్రారంభమైన వసంతపక్ష పుష్కరోత్సవములు

-భద్రాద్రి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ప్రారంభించిన అర్చకులు

-రామాలయంలో ఘనంగా ఉగాది పండుగ వేడుకలు




2 లో..

# అవినీతికి.. అడ్డా..

- ఇచ్చట ఎటువంటి భూములకైనా రిజిస్ట్రేషన్ చేయబడును
- 1/70 యాక్టు తుంగలో తొక్కుతున్న అధికారి
- లక్షల్లో ముడుపులు
- మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం
- పలుమార్లు అవినీతి ఆరోపణల్లో చిక్కుకున్న కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్
- తీరు మార్చని అధికారి

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 22 (ప్రభాతవార్త):

మన నిత్య జీవితంలో ఎక్కువ సార్లు... అసలు మనం పలకకపోయినా ఎవరో ఒకరి నోటమ్మట వచ్చే మాట రిజిస్ట్రేషన్... అసలు దేనికైనా ఇది ఎంతో ముఖ్యం. ఎందుకంటే రిజిస్ట్రేషన్ లేకపోతే అసలు మనం ఏది కొనుగోలు చేసినా దానికి విలువ అనేదే ఉండదు. రిజిస్ట్రేషన్ చేయించుకుంటేనే అది మన సొత్తు అన్నట్లు ఆమోదం ఉంటుంది. అయితే ఇప్పుడు రిజిస్ట్రేషన్ ఫుల్ కాస్ట్లీ అయిపోయింది. అందులోనూ ఎవరు ఎక్కువ ముడుపులు ఇస్తే వారికే రిజిస్ట్రేషన్ అన్నట్లు బ్లాక్ మార్కెట్‌లో అధికారులు బేరానికి పెట్టినట్లు ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం గడ్డ... అవి నీతికి అడ్డాగా మారిందని పలువురు చెప్పకనే చెప్తున్నారు.ఎందుకంటే మనకు ఏది కావాలన్నా... అసలు

# నేడు సీఎం పర్యటన

## దెబ్బతిన్న పంటలను పరిశీలించనున్న కేసీఆర్



ఖమ్మం, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించ నున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు జిల్లాలో భారీగా పంట నష్టం జరిగిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో రైతులకు జరిగిన పంట నష్టాన్ని స్వయంగా పర్యటించి అంచనా వేసేందుకు, రైతులకు భరోసా కల్పించేందుకు గురువారం ఉదయం 11.45 గంటలకు బోనకల్ మండలం రామాపురం గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటించనున్నారు.

# అమ్మకానికి అమ్మతనం



- పిల్లల్ని కనడం.. అమ్మడం..
- 20 రోజుల పసికందును రూ.20 వేలకు అమ్మిన ఘటన
- అధికార పార్టీ నాయకుడే మధ్యవర్తిత్వం
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం

2 లో..

చంద్రుగొండ, ప్రభాతవార్త:

మాతృత్వం వ్యాపారం అయిపోయింది. కాసుల కోసం కన్నపేగును అమ్మేసుకుంటున్నారు. కూరగాయలు అమ్మినట్టుగా బిడ్డలను అమ్మేసుకుంటున్నారు. బిడ్డల్ని కనే కర్మాగారంగా మారిపోతున్నారు. కన్నబిడ్డలనే అమ్మేసుకునే దారుణాతి దారుణమైన వ్యాపారాలు జరిగిపోతున్నాయి.

చంటి పిల్లల అమ్మకాలు అత్యంత దారుణంగా మారుతున్నాయి. కన్న బిడ్డల్నే అంగట్లో సరుకుల్లా అమ్మేస్తున్న ఘటనలు కోకొల్లలు. కొంతమంది పెంచలేక... మరికొంత మంది డబ్బుల కోసం అమ్మేస్తున్నారు. కానీ పిల్లల్ని అమ్మటానికే కంటున్నారు ఆ భార్యాభర్తలు. అదొక వ్యాపారంగా మారింది ఆ దంపతులకు. పిల్లల్ని అమ్మి డబ్బులు సంపాదిస్తున్నారు. కొత్త తరహా బిజినెస్‌గా మార్చేశారు. భార్య పిల్లల్ని కనడం... భర్త అమ్మేయడం ఇదే పని వారికి. అలా వారు పిల్లల్ని కని అమ్మేశారు. పిల్లల్ని కనేయంత్రంగా భార్య, వాటిని అమ్మే వ్యాపారిగా భర్త. అత్యంత అమానవీయంగా పిల్లల్ని అమ్మేయానికి కంటున్న ఈ భార్యాభర్తల గుట్టు రట్టైంది. మనుషులకు



16లో...

# రామయ్య కళ్యాణానికి రండి

-సీఎం కేసీఆర్ ఆహ్వాన పత్రిక అందజేసిన ఇంద్రకరణ్‌రెడ్డి

-గవర్నర్ తమిళసైకు రామయ్య ఆహ్వానపత్రిక అందజేసిన ఈవో రమాదేవి



7లో...

ఎస్ఎస్ కోడిగుడ్ల అట్టల ఫ్యాక్టరీలో..

# ఘోర ప్రమాదం

-ఇరువురు దుర్మరణం

ఒకరి పరిస్థితి విషమం

# అవినీతికి అడ్డా..

(మొదటి పేజీ తరువాయి..)

అయినా సరే మన పేరున టక్కున రిజిస్ట్రేషన్ కావాలన్నా... 1/70 యాక్టు పరిధిలోని భూమికైనా సరే మనోళ్లు అవలీలలా రిజిస్ట్రేషన్ చేసి మరి ఇచ్చేస్తున్నారంటూ అసలు ఆశ్చర్యమేస్తుంది కదా... అవునండి మనోళ్లు ముడుపులు తీసుకుంటే దానికి తగ్గట్లు పనిచేస్తున్నారని నిరూపించుకుంటున్నారు. ప్రభుత్వం ఆంక్షలు విదించినా అసలు నేనే రాజు... నేను మంత్రి అన్న చందంగా రిజిస్ట్రేషన్ అధికారులు తీరు కనిపిస్తోంది. రిజిస్ట్రేషన్ కార్యాలయం పేరుకు ఓ మంచి క్యాప్షన్ అయితే ఇవ్వొచ్చు... అదేమిటంటే... సబ్ రిజిస్ట్రార్ గడ్డ... అవినీతికి అడ్డా... (ఇచనచట ఎటువంటి భూములకైనా రిజిస్ట్రేషన్ చేయబడును)... అని త్వరలో బోర్డు పెట్టినా ఆశ్చర్యపోనవసరం లేదు. అలా ఉంది సదరు అధికారి తీరు. లక్షల్లో ముడుపులు తీసుకుంటూ భూముల రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. దీంతో సదరు అధికారి జీతం కంటే అక్రమ సంపాదనే మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోందని పలు ఆరోపణలు వస్తున్నాయి. పలుమార్లు అవినీతి ఆరోపణల్లో కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ చిక్కుకున్న అతని తీరు మారడం లేదంటూ పలువురు చెప్తున్నారు.

**– ఇచ్చట ఎటువంటి భూములకైనా రిజిస్ట్రేషన్ చేయబడును...**

పాల్వంచలో డబ్బులు ఇస్తే ఏ భూమి అయినా రిజిస్ట్రేషన్ అవుతుంది. అక్రమ రిజిస్ట్రేషన్ కోసం ఒక ప్రత్యేక వ్యవస్థను కొత్తగూడెం రిజిస్ట్రార్ కార్యాలయంలో అధికారులకు బ్రోకర్లకు మధ్య రోజుకు లక్షల్లో లంచాలు నడుస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమ రిజిస్ట్రేషన్లలో వచ్చిన డబ్బుతో పక్క జిల్లాల్లో ఫామ్ హౌస్‌లు నిర్మాణం కూడా చేసుకున్నట్లు తెలుస్తోంది. పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ భూములకు చెరువు భూములకు, దేవాలయం భూములకు అక్రమ పద్దతిలో లంచాలు తీసుకొని ఇంటి నంబర్లు ఇవ్వడంతో ఆ ఇంటి నంబర్లు ఆధారంగా చూపుతూ ఈ ఐదు సంవత్సరాల్లో సుమారు వెయ్యి కోట్ల విలువైన భూములు అక్రమ రిజిస్ట్రేషన్ జరిగినట్లు తెలుస్తోంది. అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో ఏ రాజకీయ పార్టీలు మాట్లాడవు. ఎందుకంటే ఈ వ్యవహారంలో కొన్ని పార్టీల నాయకులకు వాటాలు ముడుతుంటాయి. అందుకే పాల్వంచ మున్సిపల్ అధికారులు ఎటువంటి భయం లేకుండా ప్రభుత్వ భూములకు ఇంటి నంబర్లు ఇచ్చేస్తున్నారు. ఈ విషయాలు అటు అధికార పార్టీకి, ప్రధాన ప్రతిపక్షాలకు ముడుపులు అందడంతో ప్రభుత్వ భూములు మొత్తం అక్రమ రిజిస్ట్రేషన్లు అయినాయి. వీటన్నింటి మీద హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కమిటీ వేసి విచారణ చేపడితే వేల కోట్ల విలువైన భూముల అవకతవకలు మొత్తం బయటపడతాయని పట్టణ ప్రజలు చెప్తున్నారు. అవినీతిని ఆనవాలుగా పాల్వంచ మున్సిపాలిటీ మారిందనే చెప్తున్నారు. ప్రభుత్వ భూమినైనా సరే ఎలాంటి అర్హత పత్రాలు లేకపోయినా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారంటూ ఏ మొత్తంలో ముడుపులు తీసుకుంటున్నారో తెలిసిపోతుంది.

**– 1/70 యాక్టు తుంగలో తొక్కుతున్న అధికారి**

కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్‌గా సదరు అధికారి 2021 ఏప్రిల్ 3వ తేదీన బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వ్యవసాయ భూములకు 2021 ఆగస్టు 30వ తేదీ నుంచి డీటీసీపీ అప్రూవల్, బిల్డింగ్ పర్మిషన్ ఉంటేనే రిజిస్ట్రేషన్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినా ఎటువంటి డీటీసీపీ అప్రూవల్ లేక, కన్వర్షన్ లేకుండా విభజించిన ప్లాట్లను ప్లాట్ ఒకింటికి రూ.50 వేల చొప్పున, కన్వర్షన్ ఉన్నటువంటి ప్లాట్లకు రూ.30 వేల చొప్పున లంచం తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 817/2/61/1/అ, ఇంటి నంబర్ : 23-3-1/7/ఏ/1లో సుమారు వెయ్యి చదరపు గజములు గల నివేశన స్థలం గల దానిని దస్తావేజు నంబర్ 6044/2022, ఇదేసర్వే నంబర్‌లో ఇంటి నంబర్ : 23-3-1/8/ఏ/1లో సుమారు వెయ్యి చదరపు గజములు గల దానిని దస్తావేజు నంబర్: 6043/2022, ఇదే సర్వే నంబర్‌లో ఇంటి నంబర్: 23-3-1/11/ఏ/1లో సుమారు 2 వేల చదరపు గజములు గల దానిని దస్తావేజు నంబర్ : 6667/2022, మరియు ఇదే సరేనఉవ నంబర్‌లో ఇంటి నంబర్ : 23-3-3/9/ఏ/1 నందు సుమారు 2 వేల చదరపు గజములు గల దానిని దస్తావేజు నంబర్ : 6666/2022 మరియు ఇదే సర్వే నంబర్‌లో 2 వేల చదరపు గజములు గల దాఖలా అనగా మొత్తం 6 దస్తావేజులను ఎటువంటి డీటీసీపీ అప్రూవల్, కన్వర్షన్ లేనటువంటి వాటిని సంబంధిత వ్యక్తులు సుమారు రూ.18 లక్షలు లంచంఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలుసునతంది. ఈ దస్తావేజుల నుంచి ప్లాట్లుగా విభజించిన ఒక్కొక్క ప్లాటుకు రూ.25 వేల చొప్పున సదరు అధికారి మొత్తం 40 ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆధారాలు ఉన్నాయి. కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయం పరిధిలోని పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పేట చెరువు, పిల్లవాగు ఏరియా సర్వే నంబర్ : 881లో దస్తావేజు నంబర్: 135/2020లో 1.90 ఎకరాల అనగా సుమారు 5929 చదరపు గజములకు సుమారు 8300.0 చదరపు గజములు అనగా సుమారుఎ 2371.0 చదరపు గజములకు అధనంగా రిజిస్ట్రేషన్ చేశారు. ఒక్కొక్క ప్లాటుకు రూ.30 వేల చొప్పున ఎటువంటి కన్వర్షన్, డీటీసీపీ అప్రూవల్ లేకుండా రిజిస్ట్రేషన్ చేసియున్నారు. అట్టి దస్తావేజు నంబర్లు : 5565/2022, 5564/2022, 5504/2022, 4441/2022, 3904/2022, 3674/2022, 2360/2022, 2359/2022, 2358/2022, 2024/2022, 2023/2022, 2022/2022, 2047/2021, 1756/2021, 1755/2021, 1639/2021, 1638/2021, 1553/2021, 1552/2021, 1453/2021, 1452/2021, 1199/2021, 1119/2021, 2593/2020, 1011/2020, 794/2020 దస్తావేజుల ద్వారా రిజిస్ట్రేషన్ చేసియున్నారు.

పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్: 523/1/ఆలో దస్తావేజు నంబర్ : 4090/2012లో నుంచి సుమారు 11 ప్లాట్లను దస్తావేజు నంబర్లు 50/2023, 51/2023, 52/2023, 6676/2022 గల దస్తావేజులను ప్లాట్లు ఒక్కింటికి రూ.25 వేలు చొప్పున లంచం తీసుకొని రిజిస్ట్రేషన్ చేసియున్నారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ : 817/48, 817/49లో సుమారు 18 ప్లాట్లను ఎటువంటి డీటీసీపీ అప్రూవల్, కన్వర్షన్ లేనటువంటి వాటిని పై విధంగా లంచం తీసుకొని రిజిస్ట్రేషన్ చేశారు. అట్టి ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసినటువంటి దస్తావేజు నంబర్లు : 5176/2022, 4693/2022, 4564/2022, 3907/2022, 3548/2022, 3547/2022, 2858/2022, 2337/2022 నంబర్లు గల దస్తావేజులను ఈ 2022వ సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేశారు. వీటితో పాటు సర్వే నంబర్ 887 మరియు 888లో 2022 జూలై 16వ తేదీన దస్తావేజు నంబర్లు 5172/2022, 5172/2022, 5174/2022గల వాటిని కూడా ఎటువంటి డీటీసీపీ అప్రూవల్ లేక కన్వర్షన్ లేకుండా రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. ఇవే కాకుండా సర్వే నంబర్లు 888, 888/1లె 2022 సంవత్సరంలో ఎలాంటి డీటీసీపీ అప్రూవల్, కన్వర్షన్ లేకుండా 19 ప్లాట్లను అక్రమంగా అధిక మొత్తంలో లంచాలు తీసుకొని రిజిస్ట్రేషన్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం నిషేదించిన సర్వే నంబర్ 817లో ఒక్కొక్క ప్లాటుకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు లంచం తీసుకొని రిజిస్ట్రేషన్ జరిగింది.

**– తీరు మార్చని అధికారి**

కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సదరు అధికారిపై పలు మార్లు ఫిర్యాదులు పోయాయి. అయినా సదరు అధికారి తీరు మాత్రం మారడం లేదు అన్నట్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా నాటి నుంచి నేటి వరకు అక్రమ రిజిస్ట్రేషన్ చేస్తూనే ఉన్నారు. తన పదవి పరువు తీస్తున్న అధికారి తీరు ఇక మారదని పలువురు ఆరోపిస్తున్నారు. అసలు ఇంత దర్జాగా అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్నా ఉన్నతాధికారులు ఎందుకు పట్టించుకోవడ ంలేదంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసుకున్న వాళ్లు ఎంతోకొంత ఇస్తుంటే తాపీగా రిజిస్ట్రేషన్లు చేస్తున్న అధికారి తీరు ఇక ఎప్పుడు మారుతుందని, ఉన్నతస్థాయి అధికారులు చర్యలు కఠినతరం చేస్తే తప్ప ఈ అధికారి తీరులో మార్పు రాదంటూ ప్రజలు బాహాటంగానే చెప్తున్నారు.

**– అధికారి తీరుపై ఫిర్యాదు చేసేందుకు ప్రజలు సిద్ధం...**

కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ అవినీతి అక్రమాలపై కమిషనర్ అండ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ తెలంగాణ హైదరాబాద్ వారికి ఫిర్యాదు చేసేందుకు పాల్వంచ వాసులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. డబ్బులు తీసుకొని ప్రభుత్వ భూమితో పాటు ప్రైవేట్ భూములకు, ఎలాంటి ఆధారాలు లేని భూములకు సైతం రిజిస్ట్రేషన్లు చేయడంతో పాల్వంచలో భూ అక్రమాలు, రియల్ ఎస్టేట్లు పెచ్చుమీరుతున్నాయని, వాటిని అరికట్టాలంటే ఫిర్యాదు తప్ప వేరే మార్గం కనపడటం లేదని ప్రజలు చెప్తున్నారు. డీటీసీపీ అప్రూవల్, కన్వర్షన్ లేకుండా ఉన్నటువంటి వ్యవసాయ భూములను ప్లాట్లుగా విభజించిన వాటిని అధిక మొత్తంలో లంచాలు తీసుకొని రిజిస్ట్రేషన్ చేస్తున్న సదరు అధికారిపై తగు చర్యలు తీసుకోవాలని విన్నవించనున్నట్లు వారు చెప్తున్నారు. అదే విధంగా ప్రిన్సిపల్ సెక్రటరీ తెలంగాణ ప్రభుత్వం, డీజీపీ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ వరంగల్, జిల్లా రిజిస్ట్రార్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఖమ్మం, జిల్లా కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెంలకు ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# అమ్మకానికి అమ్మతనం

(మొదటి పేజీ తరువాయి..)





గర్భఫలం దేవుడు ఇచ్చే బహుమానం... అలాంటి బహుమానాన్ని సైతం అంగడిలో అమ్ముకోవడం అంతకంటే దురదృష్టకరమైనది ఏదీ లేదు. అలాంటి ఘటనే మండలంలో చోటు చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది...

వివరాలిలా ఉన్నాయి... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామానికి ఆనుకొని ఉన్న చెరువు వద్ద కాపుల దారుడిగా ఉన్న పెనుబల్లి మండలం మల్లకుంట గ్రామానికి చెందిన నాగేష్, భార్య బుజ్జమ్మతో తన రెండు సంవత్సరాల అమ్మాయి శాంతి, ఏడాది పాప నాగమణితో పాటు 20 రోజుల మరో అమ్మాయితో రెండు నెలల క్రితం దామరచర్ల కట్టపై ఓ చిన్న పాకను ఏర్పాటు చేసుకొని ముగ్గురు చిన్న పిల్లలతో నాగేష్ కుటుంబం గత మూడు సంవత్సరాల నుంచిఅక్కడే నివసిస్తున్నారు. నాగేష్ తన భార్యకి ఏమి చెప్పాడో తెలియదు కానీ 20 రోజుల పసిపాపను అమ్మేందుకు సిద్దమైనాడు. అదే గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు సహకారంతో చంద్రుగొండ మండలానికి చెందిన ఒకరికి ఆ పాపను కొనేందుకు ముందుకు రావడంతో నాగేష్‌కు రూ.20 వేలు చెల్లించి ఆ నాయకుడు అవతల ఎంతకి అమ్ముకున్నాడో తెలియదు. ఈ తతంగం అంతాజరిగే రెండు నెలలు గడుస్తుంది. ఇదిలా ఉండగా మరో బిడ్డను అమ్మేందుకు నాగేష్ సిద్దమైనట్లు గ్రామంలో వార్తలు రావడంతో విశ్వసనీయ సమాచారం మేరకు ప్రభాతవార్త రిపోర్టర్ స్ట్రింగ్ ఆపరేషన్‌లో భాగంగా... నాగేష్ రిపోర్టర్ అని గుర్తించక పూర్తి వివరాలు వెల్లడించారు. మాకు కూడా ఒక పాప కావాలి అమ్ముతారా అని అన్న ప్రశ్నకు నాగేష్ గత రెండు నెలల క్రితం 20 రోజుల పాపని 20 వేలకు ఇదే మండలంలో అమ్మేశాము. ఇప్పుడు ఉన్న పాప రెండు సంవత్సరాలు. ఖర్చు ఎక్కువ అవుతాయి. కాబట్టి రూ.2 లక్షలు ఇస్తే ఇస్తామన్నాడు. సంవత్సరం పాప కావాలి అంటే లక్ష రూపాయలు అంటూ అమ్మకానికి పెట్టాడు. అమ్మకానికి పెట్టిన చిన్నారులను ఫోటోలను తీసుకోమన్నాడు. చిన్నారులను అమ్మకానికి పెట్టిన విషయం వారికి తెలియదు పాపం. వారు ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు చూస్తే ఎవరైనా కంటతడి పెట్టాల్సిందే పిల్లలను ఎవరైనా దత్తత తీసుకోవాల్సిన వారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తీసుకోవాలి తప్ప ఇలా కొనుగోలు చేయడం చట్ట ప్రకారం నేరం కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నగేష్ లాంటి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి అమ్మిన పసిపాపను నేడు ఉగాది పండుగ పర్వదినము తెలుగు ఆచారాల ప్రకారం కొత్త సంవత్సరం సందర్భంగా తల్లివద్దకు ఆ పాపను చేర్చి ఆ ఇద్దరు చిన్నారులను అమ్మకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆశిద్దాం.

**– అధికార పార్టీ నాయకుడే మధ్యవర్తిత్వమటా...**

అధికారం అడ్డు పెట్టుకొని భూ దందాలు... పైరవీలు.. లోన్లు ఇప్పించడం... చిన్న చిన్న పంచాయతీలు చేయడం... నేడు సొసైటీలో సర్వ సాధారణ విషయంగా మారింది. కానీ అందుకు భిన్నంగా ఇక్కడ పసి పిల్లలను క్రయ విక్రయాలు జరిపించడంలో మధ్య వర్తిత్వం వహించడమేంటని పలువురు ప్రతిపక్ష పార్టీలు దుమ్మెత్తి పోస్తున్నాయి. అధికార పార్టీ నీడలో ఇలాంటి అమానవీయ చేష్టలకు పాల్పడితే సహించేది లేదని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఎవరైనా సరై పేగుబంధాన్ని అమ్ముకుంటుంటే దాన్ని అడ్డుకుంటారే కానీ డబ్బుల కోసం ఇలా బరితెగించడని హితవు పలుకుతున్నారు. ఏది ఏమైనా అధికార పార్టీ నాయకుడే ఇలాంటి అమానవీయ చేష్టలకు పాల్పడటం నిజంగా సిగ్గు చేటని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# ఘనంగా మదన్‌లాల్ క్యాంపు కార్యాలయంలో ఉగాది పూజలు



వైరా, మార్చి22,(ప్రభాతవార్త): వైరాలో మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ క్యాంపు కార్యాలయం నందు శోభకృత్ నామ ఉగాది పండుగ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా మండలంలో పలు గ్రామాల నుంచి బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని, ఈ ఉగాది సందర్భంగా నూతన సంవత్సరంలో ప్రతీది అనుకూలంగా ఉండాలని, మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు దేశవ్యాప్తంగా అందించేందుకు ఆయురారోగ్యాలు దేవుడు కెసిఆర్‌కి ప్రసాదించాలని, రాష్ట్ర ప్రజలు చల్లగా ఉండాలని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజ అనంతరం బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ దేశవ్యాప్తంగా కొత్త రాజకీయ ఒరవడిని ఏర్పాటు చేయబోతుందని, తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ప్రతి రాష్ట్రంలో అమలు కావాలని పలు రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని, అందుకే కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పలు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, వైరా సొసైటీ డైరెక్టర్ దొంతెబోయిన వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపిపి తన్నీరు జ్యోతి, కొత్తా శారద, రంగా వాసవి, మేడూరు రామారావు, కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, వనమా చిన్ని, కిలారి కిరణ్‌కుమార్, మేదరమెట్ల శ్రీనివాసరావు, తన్నీరు నాగేశ్వరరావు, శెట్టిపల్లి శ్రీనివాసరావు, తన్నీరు కిషోర్, ఆదూరి ప్రేమ్‌కుమార్, అయినాల కనకరత్నం, దొంతబోయిన చింతయ్య, గుజ్జర్లపూడి దేవరాజ్, రంగా సత్యనారాయణ, మెండెం క్రిష్ణంరాజు, ఏదునూతల బుచ్చిరామమారావు, దొంతెబోయిన గోపియాదవ్, విలాసాగరం నరేష్, వజినేపల్లి చక్రవర్తి, చింతలపూడి వెంకటేశ్వరరావు, వల్లెపు రాము, నారపోగు కిరణ్, ఓంకార్, నాగరాజు, యండ్రాతి గోపాలరావు, ఏలూరి నర్సింహారావు, మీటునాయక్, కారుకొండ బోసు, నల్గొండ నాని, మడిపల్లి కృష్ణ, నల్లమోతు లక్ష్మీనారాయణ, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక,మతోన్మాద శక్తులను తరిమికొట్టండి:ఎమ్మెల్యే రాములునాయక్




వైరా, మార్చి22,(ప్రభాతవార్త): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్రకు సంఘీభావంగా వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ వైరా పట్టణంలోని మధిర రింగు రోడ్డు సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభకు హాజరై తమ్మినేని వీరభద్రంని ప్రత్యేక శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలోని బిజెపి పార్టీ ప్రజావ్యతిరేక విధానాలు, మతోన్మాద కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా గ్యాస్, పెట్రోల్, డీజిల్, కిరోసిన్, కరెంటు ధరల పెంచుతూ సామాన్యుడు మానవుడి నడ్డివిరుసూనత ప్రజలతో ఎన్నుకోబడిన అనేక ప్రజా ప్రభుత్వాలను అడ్డగోలుగా కూలుస్తూ అక్రమంగా బిజెపి పరిపాలిస్తుందని, రాబోయే రోజుల్లో అలాంటి ప్రభుత్వాలను ప్రజలు చైతన్యవంతంగా, సమర్ధవంతంగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా వచ్చిన ప్రతిఒక్కరూ కూడా ఉగాది పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, సీనియర్ నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిల్లా నాయకులు మచ్చా బుజ్జి, పట్టణ నాయకులు కర్నాటి హనుమంతరావు, ఏదునూరి శ్రీనివాసరావు, మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బీబా, అప్పం సురేష్, చావల సురేష్, హనుమంతరావు, నందిగామ మనోహర్, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కళాభారతిలో పలువురిని ఆకట్టుకున్న కవి సమ్మేళనం



సత్తుపల్లి,మార్చి 22,(ప్రభాతవార్త): తెలుగు సంవత్సరాది శ్రీ శోభాకృత్ నామ ఉగాది పర్వదినం సందర్భంగా పట్టణంలో కొత్తూరు ప్రభాకర్ అధ్యక్షతన కళాభారతిలో కవి సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కవి సమ్మేళన కార్యక్రమం పలువురి ఆహుతులను అలరించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కవులు వేదికపై ప్రస్తుత సమాజంలో ఉన్నటువంటి పరిస్థితులను అద్దం పట్టినట్లు చూపించారు. ఈ సందర్భంగా కొందరు కవులు శోభాకృత్ నామ సంవత్సరం సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. మరి కొందరు సామాజిక వర్తమాన సమాజిక అసమానతలను, స్త్రీలపై జరుగుతున్నటువంటి అకృత్యాలు,పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు,శునకాల దాడులు కళ్లకు కట్టినట్లు చూపించారు. అలాగే వర్తమాన రాజకీయాలను సున్నితంగా సృశిస్తూ కవితలు పఠించారు. అనంతరం కవులు శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో తెలుగు బుక్ ఆఫ్ నేషనల్ అవార్డు గ్రహీతలు రమణమూర్తి,మల్లిఖార్జునరావులతో పాటు కవులు, మాదిరాజు,మాలతి,నాగిరెడ్డి, సరోజిని,చిమ్మపూడి కళ్యాణశర్మ, లింగారెడ్డి, పిల్లి మల్లిఖార్జునరావు, రమణరావులతో పాటు గీతకుమారిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సత్యనారాయణ,గుప్తా జ్ఞానసాగర్, పద్మారావు, డి.కృష్ణయ్య, సుస్మిత, రాంమ్మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జడ్పీటీసీ ప్రవీణ్‌నాయక్ జన్మదిన వేడుకలు

కామేపల్లి, మార్చి 22 (ప్రభాతవార్త): కామేపల్లి మండల జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.అభిమానులు కోలాహలంగా పండుగ వాతావరణంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ప్రవీణ్‌నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడుకల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్‌నాయక్, సర్పంచులు బాలునాయక్, రామ్‌చందర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్లమల్లయ్య, సీనియర్ పార్టీ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, నల్లమోతు వెంకటనర్సయ్య, బాలు, చామంతుల విశ్వనాథం, సిరిపురపు రవి, కోటయ్య, బుచ్చయ్య, పగిడిపల్లి ప్రభాకర్, కోల వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ నేతలు అలోత్ మోహన్, అలోత్ శివ, మాలోత్ ప్రేమ్‌కుమార్, భూక్యా శ్రీరాములు, కోటేరు రమేష్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు.అదే విధంగా ప్రవీణ్‌నాయక్ జన్మదిన వేడుకలను ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరిగింది.

# నేరాలు-దారుణాలు

## ఎస్సై స్రవంతి పై అట్రాసిటి కేసు నమోదు చేయాలి



నేలకొండపల్లి, మార్చి 22 (ప్రభాతవార్త): నేలకొండపల్లి ఎస్సై స్రవంతి పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాతాకుల భాస్కర్ డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లిలో విలేకరులతో యాతాకుల భాస్కర్ మాట్లాడుతూ నేలకొండపల్లి రెవెన్యూ పరిధిలోని బౌద్దస్తూపం సమీపంలో తనతో పాటు కొంత మంది రైతుల భూములకు సంభందించిన పంట కాలువను ఒక రైతు ఆక్రమించుకోవడం పై తాను నేలకొండపల్లి పోలీసు స్టేషన్ పిర్యాదు చేసానని ఆయన చెప్పారు. దాదాపు ఎనిమిది నెలలు కావస్తున్నా ఎస్సై ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన చెప్పారు. పంట కాలువ ఆక్రమణ పై ఎన్ఎస్‌పి అధికారులు సైతం పరిశీలించి ఆక్రమణదారుడి పై పిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ విషయమై ఎస్సై దృష్టికీసుకు వెళ్ళగా తనను వ్యక్తిగతంగా ఏకవచనంతో సంభోదిస్తూ అవమానపర్చే విధంగా దూషించారని ఆయన చెప్పారు. ఈ విషయమై పోలీసు ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ఎస్సై స్రవంతి పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లపల్లి అశోక్, కొమ్ము వెంకన్న, జిల్లపల్లి కిరణ్, కొమ్ము మోహన్‌కృష్ణ పాల్గొన్నారు.

## కట్టెకోలకు ఘన సత్కారం

### ఉగాది కవి సమ్మేళనంలో కవితాగానం.. అభినందనలతో ముంచెత్తిన వికాస వేదిక..



ఖమ్మం, మార్చి 22, (ప్రభాతవార్త): ఉగాది పర్వదినాన ప్రముఖ కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన్న నరసయ్యను ఘనంగా సత్కరించారు. బుధవారం ఖమ్మంలోని హర్షిణి డెవలపర్స్‌లో వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో కట్టెకోల పెన్ కౌంటర్ ప్రక్రియలో రాసిన కవితను ఆలపించారు. అనంతరం సాహిత్య సంస్థ నిర్వాహకులు ఆయన్ను శాలువాతో కప్పి, మెమోంటో అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు కొంపెల్లి సాధనాల లెనిన్, హర్షిణి డెవలపర్స్ అధినేత డా. అల్లిక వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ నరసయ్య సామాజిక స్పృహతో రచించే రచనలు పాఠకులను చైతన్యపరుస్తాయని కొనియాడారు.

## ఇచ్చిన హామీలను మరిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం

పెనుబల్లి రూరల్, మార్చి 22, (ప్రభాతవార్త):



బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచిందని మాజీ ఆత్మ చైర్మన్ నున్నా రామకృష్ణ అన్నారు.బుధవారం హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మండలంలోని ఏరుగట్ల గ్రామంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తూ రాహుల్ గాంధీ సందేశ పత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత మాటే మరిచిందని, పోడు రైతులకు పట్టాలు ఇస్తామని, రుణమాఫీలు చేస్తామని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ ఊసే లేదని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా బీఆర్ఎస్‌కు బుద్ది చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాదె చెన్నారావు,కాంగ్రెస్ నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వరరావు, లంకపల్లి వైస్ సర్పంచ్ మామిడి సత్యనారాయణ, ప్రసాద్ పాల్గొన్నారు.




## ఈపీ ఆపరేటర్ సూటబుల్ జాబ్ సమస్య పరిష్కరించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 22:*



సింగరేణి సంస్థలో పని చేస్తున్న ఈపీ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సూటబుల్ జాబ్ సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, అన్ని కార్మిక సంఘాలతో సింగరేణి సంస్థ యాజమాన్యం చేసుకున్న ఒప్పందం అమలు చేయాలని కోరుతూ బుధవారం ఈపీ ఆపరేటర్ల ఆధ్వర్యంలో హైదరాబాద్ కేంద్ర కార్మిక శాఖ కార్యాలయంలో డిప్యూటీ లేబర్ కమిషనర్ సెంట్రల్ మహేష్ఎం సట్టికర్‌ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఆపరేటర్ల నాయకులు ఎస్డీ నాసర్ పాషా తెలిపారు.



## అమ్మానాన్న వృద్ధాశ్రమంలో ఉగాది వేడుకలు


*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 22:*

మణుగూరు మండల కేంద్రంలోని అమ్మా నాన్న వృద్ధాశ్రమంలో బుధవారం ఆంగ్ల ఉపాధాయయులు మీరాహుస్సేన్, విద్యార్థుల ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం వృద్ధులకు ఉగాది పచ్చడితోపాటు పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరి ధర్మారావు, తారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్దురాలికి నిత్యవసర వస్తువులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 22:*

మణుగూరు మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన అందె కృష్ణకుమారి అనే వృద్దురాలికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు బుధవారం వీఫర్‌యూ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలకు, అనాథ వృద్దులకు సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆనందోత్సవాలతో ఉగాది పండగ

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 22:*

మణుగూరు మండలంలోని ప్రజలు బుధవారం ఆనందోత్సవాలతో శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉగాది పండగ జరుపుకున్నారు. మణుగూరు పట్టణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు ఉగాది పచ్చడి అందజేశారు. ప్రతి గ్రామంలోని ప్రధాన ఆలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఆయా ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ నూతన సంవత్సరంలో తమ జాతక రాశి ఫలాలు ఎలా ఉన్నాయో ఆలయాల్లోని అర్చకులను అడిగి



తెలుసుకున్నారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## ఉద్యోగ భద్రత హక్కుల సాధన ఐఎఫ్‌టీయూ ఉద్యమ ఫలితమే

**-ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 22:*




సింగరేణి సంస్థలో కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగ భద్రత హక్కుల సాధన ఐఎఫ్‌టీయూ ఉద్యమ ఫలితమే అని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ అన్నారు. ఆయన బుధవారం మణుగూరులో జరిగిన కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పదేళ్లుగా హైపవర్ కమిటీ వేతనాలు అమలు కావడం లేదని, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. వచ్చే నెల 2న,3న తేదీల్లో కొత్తగూడెంలో జరగనున్న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర రెండో మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాసుద్దీన్, మంగీలాల్, వాసు, వీరరాజు, గురుమూర్తి, సాయికుమార్, రామకృష్ణ, హిమామ్‌భీ, పద్మ, భద్రమ్మ, అనసూయ, రామారావు, భీమయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శివముత్యాలమ్మ జాతర

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలంలోని పాత ఎల్ఐసీ ఆఫీస్ రోడ్డులో గల శివ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ఉగాది జాతర వైభవంగా జరుగుతోంది. బుధవారం ఉదయం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు నడుమ గోదావరి నది వద్దకు తీసుకువెళ్లి గోదావరి నది స్నానం ఆచరించిన ముత్యాలమ్మ తల్లి దారి పొడవునా భక్తులకు దర్శనమిస్తూ ఆలయం వద్దకు చేరుకున్నారు. పట్టణ వీధుల్లో ఊరేగుతున్న అమ్మవారిని దర్శించుకునేందుకు అమ్మవారికి ధూప, దీప నైవేద్యాలు సమర్పించేందుకు భక్తులు భారీ సంఖ్యలో ఊరేగింపు వద్దకు కదిలి వచ్చారు. ఆలయ అధ్యక్షులు హరిచంద్ర నాయక్, కార్యదర్శి వెంకటేశ్వరరావు, కోశాధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.

## ఇకపై టీఆర్ఎస్‌కేవీ యూనియన్ బీఆర్‌టియుగా

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత టిఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా ఉన్నటువంటి టీఆర్ఎస్‌కేవీ(ట్రేడ్ యూనియన్ - తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం) అనే పేరుతో కొనసాగుతూ వచ్చిందని, భారత రాష్ట్ర ట్రేడ్ యూనియర్ రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాంబాబు ఆదేశాల మేరకు బుధవారం బూర్గంపహాడ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో అధ్యక్షులు సానికొమ్ము శంకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిణామాల నేపధ్యంలో టిఆర్ఎస్ పార్టీ కూడా బీఆర్ఎస్‌గా భారత రాష్ట్ర సమితిగా అవతరించిన సందర్భంలో ఇప్పటివరకు పార్టీకి అనుబంధంగా టిఆర్ఎస్‌కేవీ ట్రేడ్ యూనియన్ బీఆర్ఎస్ పార్టీ పేరును అనుసరించి భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్(బీఆర్‌టీయు)గా మర్చు చెందినది అని తెలుపుటకు సంతోషిస్తున్నామని, కావునా యావన్మంది ఐటీసీ, పీఎసీపీడీ, కార్మికా లోకానికి ఇకపై ఐటీసీ బీఆర్‌టీయూగా కొనసాగుతుందని తెలియజేశారు. భవిష్యత్తులో ఐటీసీ-పీఎస్‌పీడీలో జరగబోయే ప్రతీ ఎన్నికల్లో బీఆర్‌టీయుగా పోటీ చేస్తామని, కార్మికుల శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తామని బీఆర్‌టియుగా మనవి చేసారు. అలాగే గతంలో టీఆర్ఎస్‌కేవీగా మమ్మల్ని ఆదరించిన మీరు ఇకనుండి బీఆర్‌టియుగా ఆదరిస్తారని అశిస్తాన్నామని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు షేక్ అజీమ్, దడిగల హరనాథ్, సోము శ్రీనివాస్‌రెడ్డి, పోటు నరసింహారావు, సతీష్ యాదవ్, ఎస్.రవికుమార్, పగడాల భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్యం సమాజాభివృద్దికి తోడ్పడుతుంది

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

ప్రపంచ కవితా దినోత్సవం, శోభకృత్ నామ తెలుగు నూతన సంవత్సర ఆగమనం సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టే లలిత ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో ఉగాది కవి సమ్మేళనంను బుధవారం నిర్వహించారు. పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు కవులు, కవయిత్రులు, గాయకులు పాల్గొని కవితాగానాలు చేసి సభను అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్, కృష్ణమాచార్యులు, మాల్యశ్రీ, వి.వరలక్ష్మి, సి.జకరయ్య, వీధుల రాంబాబు, గోళ్ళ భూపతిరావు విచ్చేసి కవిత్వం మనిషిని అభ్యుదయ పథం వైపు నడిపిస్తుందని, సాహిత్యం సమాజాభివృద్ధికి తోడ్పడుతుందని ప్రసంగించారు. శ్రీ కళావేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేశబోయిన ప్రసాద్, కన్వీనర్ మరింగంటి పద్మావతి, మహిళా అధ్యక్షురాలు యువశ్రీ బీర, మహిళా కార్యదర్శి కనకదుర్గ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి కవులను ఘనంగా సన్మానించారు.



### కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా

# మల్లెంపాటి ప్రమాణస్వీకారం

## చైర్మన్, సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే హరిప్రియ



*కామేపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:* కామేపల్లి మండలం కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా జాస్తిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు 2వ సారి తిరిగి నియమితులైయ్యారు. కమిటీ సభ్యులుగా గుది నాగజ్యోతి, బొడ్డు సీతమ్మ, మంద్రు పుల్లయ్య, రెడబోతు గోపిరెడ్డి, బోడ గణేష్, అనుగోజు నర్సింహాచారి నియమితులైయ్యారు. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం బుధవారం ఆలయంలో సాంప్రదదాయబద్ధంగా పూజలు నిర్వహించిన అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్, సభ్యులతో ఖమ్మం దేవాదాయ, ధర్మాదాయ శాఖ పరిశీలకురాలు ఆర్. సమత భక్తులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. నూతనంగా నియమితులైన చైర్మన్, పాలకమండలి సభ్యులను అభినందించారు. శాలువా కప్పి సత్కరించారు. ఆలయ సమగ్ర అభివృద్ధికి, భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు శక్తించన లేకుండా కృషి చేస్తామని చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. తొలుత ఎమ్మెల్యే హరిప్రియకు వారు అపూర్వ స్వాగతం పలికారు. నియామకానికి తోడ్పడినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోలాహాలంగా పండుగ వాతావరణంలో జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆలయ నిర్వహణాధికారి నల్లమోతు శేషయ్య, సర్పంచ్ బొడ్డు కాంతమ్మ, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, కొత్త లింగాల ఉప సర్పంచ్ రాయల చిన్న వెంకటేశ్వర్లు, జాస్తిపల్లి ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్య, ఎంపీటీసీ మల్లెంపాటి నర్సింహారావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం





*నర్సంపేట, మార్చి 22, ప్రభాతవార్త* భూ నీల సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉగాధి పర్వదినం పురస్కరించుకొని స్థానిక దేవాలయ స్థాన పండితులు ప్రధాన అర్చకులు జ్యోతిష్య రత్న జ్యోతిష్య శిరోమణి స్వర్ణ కంకణదారులు ఉభయ వేదాంత పండితులు శ్రీమాన్ సంపన్నుడుంబూ వెంకటాచార్యులు గణించిన పంచాంగంను దేవాలయం అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, కార్యవర్గం ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో పంచాంగ ఆవిష్కరణ, శ్రవణం కన్నులవింధుగా జరిగింది. శ్రీమాధవాచార్యులు ఉగాధి పంచాంగం గ్రహచారం దేశ రాజకీయ సామాజిక వ్యవహారాలు ముఖ్యంగా రైతులకు ధన ధాన్యం పాడి పంటలపై వివరించారు. ఇట్టి కార్యాక్రమంలో ఆలయ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పంచాంగాలు ఉచిత వితరణ చేయడం వారి మహోన్నత కృషి పట్టుదల అంకితభావం మంచి హృదయం అని చెప్పారు. అనంతరం పూజాదికాలు చేసి ఉగాధి పచ్చడి ప్రసాద వితరణ చేసినారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పంచాంగ ఫలితములను తెలుసుకొని ఆయురారోగ్యములు కలిగి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనం చేశారు. ఆలయ అర్చకులు ముడుంబై మాధవాచార్యులు కృష్ణమాచార్యులు, రామానుజాచార్యులు, వెంకటాచార్యులు, వికాస తరంగిణి బాధ్యులు ఎంవి. కృష్ణారావు, రంగనాథ్‌స్వామి, ముఖ్య అతిథిగా నల్లా మనోహర్‌రెడ్డి, డాక్టర్ అంద్రు, వనజ, కార్యవర్గ సభ్యులు, సిరికొండ రవీందర్‌గుప్తా, చింతల నిరంజన్, రామగోని సుధాకర్, కోదాటి వీరస్వామి, అంబటి రాజు, కీర్తి మీణమయ్య, తిరుణహరి శేశగిరి రఘువీర్, సాంబయ్య, వెంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

మండలంలోని పలు గ్రామాల్లో నూతన తెలుగు సంవత్సరాధి ఉగాధి వేడుకలు పలు గ్రామాల దేవాలయాల్లో ఘనంగా బుదవారం నిర్వహించారు. తెలుగు ఉగాధి పండుగను పురస్కరించుకొని పలువురు పంచాంగ శ్రావణం శాస్రోత్సంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాశీ ఫలాలను కాలమాన పరిస్థితులను వాతావారణ పరిస్థితుల గురించి స్థానిక దేవాలయంలో పూజారులను అడిగి తెలుసుకున్నారు. తెలుగు సంవత్సరం ఉగాది ఆరు రుచులకు సమ్మేళనంగా స్వీకరించుకొని భవిష్యత్ కాలంలో మంచి జరగాలని కోరుకుంటూ పంచాంగ శ్రావణాలను నిర్వహించారు. మండల కేంద్రంలో గౌడ కులస్తులు ఊరు చివరిలో కంఠ మహేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. మర్రిపల్లి గ్రామంలో యాదవ సంఘం బీరన్న దేవునికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మోడెం విద్యాసాగర్, ఇట్టబోయిన స్వామి, శంకేషి శోభ కమలాకర్, పెండ్యాల మమత, రాజు, చుక్క రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

*చెన్నారావుపేట, మార్చి 22, ప్రభాతవార్త* అకాల వడగండ్ల వానతో దెబ్బతిన్న పంటలను వ్యవసాయ విస్తరణ అధికారులు బుదవారం పరిశీలించారు. ఇటీవలే అకాల భారీ వర్షాలతో మండలంలో మొక్కజొన్న పంట తీవ్ర నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. ఈ మేరకు స్థానిక ఖాదర్‌పేట గ్రామ సమీపంలో గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి ఆధ్వర్యంలో ఎఇవో సంపత్ పంటలను పరిశీలించారు. నేరుగా పంట పొలాల వద్దకు పోయి రైతులతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ రాజు, రైతులు, అనిల్, ప్రశాంత్, రమేష్ తదితరులు ఉన్నారు.

**అక్కల్‌చెడలో....**

అలాగే మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో సైతం వ్యవసాయ విస్తరణ అధికారులు పంటల పరిశీలన చేపట్టారు. గ్రామ పరిధిలోని పలు తండాల్లో మొక్కజొన్న పంటలు నేలమట్ట మయ్యాయి. ఈ మేరకు ఏఇవో వినయ్ ఆధ్వర్యంలో నేరుగా పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడి పలు వివరాలు తెలుసుకున్నారు. కాగా పంటల సర్వే సమగ్రంగా పూర్తి స్థాయిలో నిర్వహించి బాధిత రైతులకు అండగా నిలువాలని కాంగ్రెస్ మండల పార్టీ



అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ సునిల్, రైతు లాలు తదితరులు ఉన్నారు.




## ఘనంగా ఉగాది సంబురాలు





*బోనకల్, మార్చి 22, ప్రభాతవార్త :* చొప్పకట్లపాలెం గ్రామంలో స్వయంభుగా వెలసిని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ సరోజిని అమ్మవారి దేవస్దానంలో కొలువుతీరిన గంగమ్మ తల్లి, సుబ్రహ్మణ్య స్వామివారిల ఉగాది వార్షికోత్సవ సంబురాలు శ్రీలక్ష్మీ సరోజిని నఅమ్మవారి దేవస్దానం నందు అత్యంత వైభవంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 9గంటల నుండి నాగులవంచ శివాలయం అర్చకులు నాగబాబుశర్మ సమక్షంలో శ్రీలక్ష్మీ సరోజిని అమ్మవారికి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 5గంటల నుండి శ్రీలక్ష్మీ సరోజిని అమ్మవారి గంగమ్మ తల్లి ఉత్సవ విగ్రహాలతో అంగరంగ వైభవంగా అలంకరణతో, సన్నాయి సందడితో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాదిగా భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు దారెల్లి రమణ, దారెల్లి స్వరాజ్యరావు, దారెల్లి ఆకాష్, సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు, గ్రామస్తులు బొగ్గవరపు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు



*కామేపల్లి, మార్చి 22 ప్రభాతవార్త :* కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో వేంచేసి ఉన్న సువర్చల సహిత శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది వేడుకలను పురస్కరించుకొని బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు కొత్త దుస్తులు ధరించి ఒకరినొకరికి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సాయంత్రం దేవాలయంలో వేదపండితులు మద్దిపట్ల నర్సింహాఫణి (బుజ్జయ్య) పంచాంగ శ్రవణం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు, భక్తులు పాల్గొని శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఫలితాలను, రాశి ఫలాలను ఆదాయ, వ్యయాలను, రాజ్య, పూజ, అవమానాలు, వర్షపాతము, పాడిపంటలు మొదలకు వివరాలు అన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జర్పుల రామారావు, హనుమాన్ భక్త మండలి కన్వీనర్ బైరోజు శ్రీనివాసచారి, పెరసాని సందీప్, పెరసాని ప్రసాద్, పోలూరు రామచంద్రయ్య, ఏ. నర్సింహారావు, పెరుగు మల్లయ్య, డి. నర్సింహారావు, కె. వీరయ్య, కె. భద్రయ్య, బి. వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెంట్రోల్ బంకుకు భూమి పూజ

*కామేపల్లి, మార్చి 22, ప్రభాతవార్త :* కామేపల్లి క్రాస్ రోడ్డు తాళ్ళగూడెం సమీపంలో మల్లీదు నాగేశ్వరరావు, భాషలు ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకుకు గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్ళగూడెం సర్పంచ్ లకావత్‌మ సునీత, పెంజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, ఉప సర్పంచ్ పుచ్చకాయల సత్యనారాయణ, పాలకవర్గ సభ్యుడు నల్లమోతు వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




# వైభవంగా శ్రీదేవి వసంత నవరాత్రోత్సవాలు ప్రారంభం

**-పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా దంపతులు**



*పాల్వంచ, మార్చి 22 - (ప్రభాతవార్త):* మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మగుడిలో దేవస్థాన ఈవో రజనీకుమారి ఆధ్వర్యంలో వసంత నవరాత్రోతనసవాలు ప్రారంభించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు - పద్మావతి దంపతులు పూజలో పాల్గొని ప్రారంభించారు. దేవస్థానం సంప్రదాయం ప్రకారం మంగళవాయిద్యాలతో, వేద మంత్రాలతో దేవస్థాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కలశ స్థాపన పూజలు చేశారు. ఆ తర్వాత గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసన, రుత్వికరణ, దీక్షా వస్త్రధారణ, అఖండ దీపారాధన, మంటపారాధనలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, హోమం అర్చకులచే నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు రుత్విక్కులకు, అర్చకులకు దీక్షావస్త్రాలు అందించారు. దేవస్థాన మాజీ అధ్యక్షుడు మహిపతి రామలింగం, చింతా నాగరాజు, గంధం వెంగళరావు, బండి చిన్న వెంకటేశ్వర్లు, సందుపట్ల శ్రీనివాస్‌రెడ్డి, కిలారు నాగమల్లేశ్వరరావు, బేతంశెట్టి విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎడవల్లి

*పాల్వంచ, మార్చి 22 - (ప్రభాతవార్త):*



మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయంలో శ్రీదేవి వసంత నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన ఈవో రజనీకుమారి ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలతో వేదుకలను ప్రారంభించాఉ. అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం చేశారు. అమ్మవారి శేషవస్త్రం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో బద్ది కిషోర్, చంద్రగిరి సత్యనారాయణ, వారేలు పాల్గొన్నారు. అదే విధంగా దేవాలయ పున:నిర్మాణానికి బూర్గంపాడు, సారపాకకు చెందిన అమ్మవారి భకునతలు భూలక్ష్మీ, చందర్రావులు రూ.5116 విరాళంగాఅందించారు.

## 24న కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరగనున్న నిరసనను జయప్రదం చేయండి

**-టీపీటీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు**

*ఆళ్లపల్లి (ప్రభాతవార్త):*



తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయులకు అన్యాయం చేస్తున్నదని టీపీటీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయ వేతనాలు సమయపాలన లేకుండా జీతాలు ఇవ్వడం వలన వారికి బ్యాంక్‌లలోను ఈఎంఐలు కట్టె టైంలో కట్టకపోతే అధిక వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది అన్నారు. ఉపాధ్యాయుల వేతనాలు ప్రతినెల 1వ తారీకు రావల్సిన జీతాలు రాకపోవడంతో సమాయానికి జీతాలు అందక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 31లోపు అన్ని రకాల పెండింగ్‌లో బిల్లులను విడుదల చేయాలని వారన్నారు. 24వ తారీకున జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి జరిగే నిరసన ప్రదర్శనకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కదిలి రావాలని పిలుపునిచ్చారు.

## ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ ర్యాలీ

*కొత్తగూడెం టౌన్, మార్చి 22 - (ప్రభాతవార్త):* ఆర్ఎస్ఎస్ ర్యాలీ బుధవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో మొదలైంది. రైల్వే స్టేషన్ రామాలయం నుంచి చిన్న బజార్, పెద్ద బజార్ మీదుగా నాగరాజు ఆస్పత్రినుంచి కొత్తగూడెం కోర్టు, కొత్తగూడెం క్లబ్ వరకు ఈ ర్యాలీ జరిగింది.



## విఘ్నేశ్వరుడి దయతో ప్రజలంతా చల్లగా ఉండాలి

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

*కొత్తగూడెం అర్బన్, మార్చి 22 - (ప్రభాతవార్త):*



సిద్ది విఘ్నేశ్వరుడి దయతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరూ చల్లంగా ఉండాలని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శోభకృత్ నామ సంవత్సరం ఉగాది సందర్భంగా గణేష్ టెంపుల్ ఆధ్వర్యంలో జరిగిన ఉగాది శోభాయాత్రను బుధవారం రాత్రి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కోలాట నృత్యాలు అలరించాయి. ఆలయ చైర్మన్ శంకర్‌బాబు, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, గణేష్ టెంపుల్ ఈవో సులోచన, ఎంపీటీసీలు కొల్లు పద్మ, స్వాతి, బీఆర్ఎస్ నాయకులు మసూద్, బీమా శ్రీధర్, రావి రాంబాబు, యూసుఫ్, మాదా శ్రీరాములు, అరుణ్, అశోక్, గణేష్ టెంపుల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మర్కోడులో అంగరంగా వైభోగంగా ఎల్లమ్మ బోనాల పండుగ

*ఆళ్లపల్లి (ప్రభాతవార్త):*



ఆనాటి నుండి ఈనాటి వరకు గౌడ కులస్తులు ఎల్లమ్మతల్లి బోనాల పండుగను అంగరంగా వైభవంగా చేస్తూ వస్తున్నారు. బోనాల పండుగ వచ్చిందంటే ఇంటి ఆడబిడ్డలు, బంధువులు వస్తారు. ఉగాది ఎల్లమ్మతల్లి బోనాల పండుగా వచ్చిందంటే మర్కోడు గ్రామంలో ప్రతి ఇంటి ముందు మామిడి, వేపాకుల తోరణాలతో అలంకార ప్రాయంగా దర్శినమిస్తాయి. మహిళలు ఒక్కపొద్దులతో ఉపావసం ఉండి అమ్మవారి నైవేద్యం ఏర్పాటు చేసి బోనాలతో డప్పుచప్పుడుల వాయిద్యాల నడుమ అమ్మవారి సన్నిధికి చేరుకొని పూలు, గాజులు, పునుపు, కుంకుమలతో అమ్మవారికి చీరలు, నైవేద్యాలతో మొక్కులు చెల్లించుకుంటారు.

## వైభవంగా ఉగాది పండుగ వేడుకలు

*భూపాలపల్లి, మార్చి22, (ప్రభాతవార్త)*

తెలుగు సంవత్సరాది శోభకృత నామ సంవత్సరంను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రజలు వేడుకలను అత్యంత వైభవంగా, సాంప్రదాయ బద్దంగా నిర్వహించుకున్నారు. ఇండ్లలో మామిడి తోరణాలు కట్టి, బచ్చాలు, ఉగాది పచ్చడి చేసి కుటుంబ సభ్యుల సమక్షంలో అత్యంత భక్తి శ్రద్దలతో వేడుకలు చేసుకున్నారు. పట్టణంలోని పలు ఆలయాల్లో పంచాంగ శ్రవణ కార్యక్రమంను నిర్వహించారు. పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చతుర్రూప అయ్యప్పస్వామి, సహస్ర నామ శివాలయం, వేయి నామాల వెంకటేశ్వరస్వామి, సాయిబాబా మందిరం, గీతా మందిరం, సుబాస్‌కాలనీ రామాలయం, ఆంజనేయస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పంచాంగ శ్రవన కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు

*భూపాలపల్లిరూరల్, మార్చి22, (ప్రభాతవార్త)*

భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామంలో బుధవారం ఉగాది పర్వదినంను పురస్కరించుకొని సర్పంచ్, గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించగా గ్రామంకు చెందిన పలువురు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాటికంటి శంకర్, బిఆర్ఎస్ నాయకులు మండల రవీందర్‌రెడ్డి, మండల విద్యాసాగర్‌రెడ్డి, పినిగాని నర్సయ్య, గాజుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ పౌంటేన్‌ను ప్రారంభించిన మేనేజర్

*భూపాలపల్లిరూరల్, మార్చి22, (ప్రభాతవార్త)*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని ఆవరణలో ఏర్పాటు చేసిన వాటర్ పౌంటేన్‌ను బుధవారం గని మేనేజర్ వెంకట్రావు ప్రారంభించారు. దుర్గామాత ఆలయంలో ఉగాది పండుగ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల అనంతరం వాటర్ పౌంటేన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ ప్రవీణ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాధన్‌కుమార్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కొచ్చెర్ల రవికుమార్, మాటేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న అరెస్ట్ పట్ల నిరసన

*భూపాలపల్లి, మార్చి22, (ప్రభాతవార్త)*

క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్నను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయటం పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 7200 తీన్మార్ మల్లన్న టీం బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న తీన్మార్ మల్లన్నను అక్రమంగా పోలీసులు, బిఆర్ఎస్ గుండాలు ఎత్తుకు పోవటం జరిగిందని ఆరోపించారు. ముందస్తుగా ఎటువంటి నోటీస్‌లు లేకుండా 300 మంది పోలీసులు వచ్చి కార్యాలయంలోని సిస్టంలను ఎత్తుకుపోవటం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నియంత పాలన సాగిస్తుందని, ఎన్ని సార్లు మల్లన్నను అరెస్ట్ చేసినా మేమంతా అండగా ఉంటామని వెల్లడించారు.

# మంత్రి కార్యాలయంలో వైభవంగా ఉగాది వేడుకలు



తిరుమలగిరి/ సూర్యాపేట ప్రభాతవార్త

ఫోటో టిఎంజి 03 మంత్రిని ఆశీర్వదిస్తున్న వేద పండితులు 04 శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్, అదనపు కలెక్టర్ 05 శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీసూర్యాపేట శాసన సభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఉగాది వేడుకలు వైభవంగా జరిగాయి. వేద పండితులు మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి వేద ఆశీర్వచనం అందజేశారు. శోభకృత్ నామ సంవత్సరం ఉగాది రోజున తెలుగు తనం ఉట్టిపడేలా వస్త్రాలు ధరించిన మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి తిరుగుతూ బిఆర్ఎస్ నేతలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. వేద పండితులు పంచాంగ శ్రవణాన్ని వినిపించి మకర రాశికి చెందిన మంత్రికి అంతా జయమే కలుగుతుందని ముచ్చటగా మూడోసారి గెలవడం ఖాయమన్నారు. అనంతరం మంత్రి స్వయంగా ఉగాది పచ్చడి తయారు చేసి జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్, అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శోభకృత్ నామ సంవత్సరంలో అందరికి శుభం కలగాలని దేవున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఎన్నో అపోహలు అనుమానాల మధ్య పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామన్నారు. తెలంగాణ జాతి అంటే ఒకటేనని ఇందులో ప్రతి ఒకరు సంతోషంగా ఉండాలన్నారు. నూతన తెలుగు సంవత్సరం సందర్భంగా పోలీసు, రెవెన్యూ, పంచాయితీ, వైద్య శాఖలకు చెందిన అధికారులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాభివృద్ధికి మంచి తరుణం

నార్కట్‌పల్లి, మార్చి 22 ప్రభాతవార్త

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం నార్కట్‌పల్లి గ్రామానికి మంచి ఫలితాలనుఅ ందజేయనున్నది కాబట్టి గ్రామ పెద్దలు అధికారులు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు విలువైన సేవలను అందజేయాలని నార్కట్‌పల్లి గ్రామ పురోహితులు గుండెపూడి జానకి రామశర్మ అన్నారు. బుధవారం తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం కార్యక్రమంలో సంవత్సర ఫలితాలను వివరించారు. శోభకృత్ అంటేనే శుభాలను కలిగిస్తూ శోభాయమానంగా విరాజిల్లే సంవత్సరమని, రానున్న సంవత్సరంలో మంచి వర్షాలు ఉన్నందున రైతులకు మేలుకలుగుతుందని, గ్రామ పాలకులకు కూడా మంచి అవకాశాలు కలుగుతాయని ఆయన తెలిపారు. అనంతరం వేణుగోపాలస్వామి ఆలయ ప్రధానార్చకులు కారంపూడి సంపత్‌కుమారాచార్యులుతో కలిసి భక్తులకు వేదాశీర్వచనాలు అందజేశారు. భక్తులు అర్చకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ దూదిమెట్ల ప్రవంతి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, గ్రామ ప్రముఖులు పసునూరి పాండురంగయ్య, దయాకర్, చంద్రశేఖర్, శ్రీశైలం, దోసపాటి రఘు, ప్రసాద్, బండారు రాంబాబు, రంగ శ్రీను, సంపత్, రాధాకిషన్, కందగట్ల శ్రీనివాస్, గర్రె వెంకన్న, యాదగిరి రెడ్డి, చింతపల్లి బయ్యన్న, వాసుదేవ్, పుష్పగిరి, రమేశ్, శ్రీనివాస్, రంగ లక్ష్మీనారాయణ, వెంకన్న, భాస్కర్, వేణు, శ్రీమతి, కృష్ణవేణి, విజయలక్ష్మి, శైలజ, రాజ్యలక్ష్మి సహాయార్చకులు ఉత్తరపల్లి నర్సింహ్మాచార్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతర ం భక్తులకు తీర్థప్రసాద వినియోగం ఏర్పాటు చేశారు.

## ఎస్ఎస్ కోడిగుడ్ల అట్టల ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం

### -ఇరువురు దుర్మరణం ఒకరి పరిస్థితి విషమం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గం పహాడ్ మండలంలోని లక్ష్మీపురంలో గల ఎస్ఎస్ అట్టల ఫ్యాక్టరీలో బుధవారం రాత్రి ఘోర ప్రమాదం చోటుచే సుకొంది. ప్రమాదవశాత్తు బావిలో పడి ఇద్దరు మృతి చెందగా .. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులతో పాటు స్థానికంగా ఉన్న మరో వ్యక్తి కూలీ పనులు చేస్తుండగా ఫ్యాక్టరీలో ప్రమాదవశాత్తు బావిలో పడి కవాసీ బుద్దారామ్ (23), కవాసీ జోగి (21)లు అక్కడిక్కడే మృతిచెందగా, లక్ష్మీపురానికి చెందిన మరో వ్యక్తి గొగ్గినపల్లి రాంబాబు తీవ్రంగా గాయపడడంతో అతన్ని భద్రాచలంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఈ సంఘటన సమాచారం తెలుసుకున్న ఎస్సై భూక్యా శ్రీను తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాల కోసం దర్యాప్తు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఉగాది ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, మార్చి 22 ప్రభాతవార్త



తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి తన స్వగ్రామమైన నార్కట్‌పల్లి మండలం నక్కలపల్లి గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ ఈద మాధవి నర్సింహ్మా, ఎంపిటిసి కనుకు అంజయ్య, వార్డు సభ్యులు భాష పాక ఉమా రవి, గుత్త కరుణాకర్ రెడ్డి, వల్లపు శంకరయ్య పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతకు సన్మానం

నార్కట్‌పల్లి, మార్చి 22 ప్రభాతవార్త



నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేసు_న్నారని బిఆర్ఎస్ యువజన మండల ప్రెసిడెంట్ పుల్లెంల వెంకట్ గౌడ్ అన్నారు. బుధవారం ఉగాది పండుగ సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని సన్మానించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సరాది పంచాంగ శ్రవణం

నార్కట్‌పల్లి, మార్చి 22 ప్రభాతవార్త



హైందవ సాంప్రదాయాను సారం నూతన సంవత్సరాది ఉగాది పండుగను మండలమంతా ఘనంగా నిర్వహించుకున్నారు .ఉగాది పండుగ సందర్భంగా బుధవారం మండలంలోని తిరుమలగిరి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది పచ్చడిని భక్తులకు అందజేశారు. పంచాంగ శ్రవణం చేసి భక్తులకు వారి వారి గ్రహ రాశియొక్క ఫలితాలను వెల్లడించారు. అనంతరం అర్చకులను సన్మానించారు. ఉపసర్పంచ్ చెన్నబోయిన నాగేష్ యాదవ్, బోడ శ్రీను, కన్నెబోయిన వెంకన్న, బెల్లి పర్వతాలు, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో సీతారాముల నవరాత్రి ఉత్సవాలు

తిరుమలగిరి 22 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సీతారాముల నవరాత్రి ఉత్సవాలను ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజుల పాటు సీతారాముల విగ్రహాలకు పూజలు నిర్వహించి శ్రీరామ నవమి రోజు సీతారాములకు కల్యాణం నిర్వహిస్తామని యాదవ సంఘం మండల అధ్యక్షులు పయ్యావుల వెంకన్న తెలిపారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే పూజ కార్యక్రమంలో మున్సిపాల్టీలోని ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని సీతారాముల కృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం పంచాంగ శ్రావణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, కొండయ్య, లింగయ్య, రమేష్, మల్లయ్య, సాంబయ్య, వీరేష్, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు

తిరుమలగిరి 22 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలతో పాటు మున్సిపాల్టీ కేంద్రంలో శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది తెలుగు కొత్త సంవత్సర వేడుకలను ప్రజలు బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. షడ్రుచులతో తయారు చేసిన ఉగాది పచ్చడిని సేవించారు. మహిళలు వేకువజామున నిద్ర లేచి తలంటు స్నానం చేసి వారి వారి గృహాలను శుభ్రంగా మామిడి తోరణాలతో అలంకరించి నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక పూజలు చేశారు. తీపి, వగరు, ఉప్పు, కారం, పులుపు, చేదు కలిగిన ఉగాది పచ్చడిని సేవించి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి పంటలు అధిక దిగుబడి వచ్చి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం పంచాంగ శ్రావణం నిర్వహించారు. ఈ పంచాంగ శ్రావణంలో ఆయా గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధర్యంలో పంచాంగ శ్రావణం

తిరుమలగిరి 22 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రావణంలో భాగంగా శ్రీరామ నవమి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామ నవమి వేడుకలు తొమ్మిది రోజుల పాటు నిర్వహిస్తారని ఈ వేడుకలలో మండల, మున్సిపాల్టీ ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్, సామ ఆంజనేయులు, గుండ ఈశ్వరయ్య, తునికిపాటి రాంబాబు, సుధాకర్, ఉపేందర్, రమేష్, నరోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## భక్తిశ్రద్ధలతో ఉగాది

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

శ్రీశోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని దుమ్ముగూడెం పలు దేవాలయాల వద్ద భక్తులకు భక్తి శ్రద్ధలతో బుధవారం నిర్వహించారు. మండల పరిధిలోని పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయం, దుమ్ముగూడెంలోని శ్రీముత్యాలమ్మవారి దేవాలయం, లక్ష్మీనగరంలోని శ్రీదాసాంజనేయ స్వామి వారి దేవాలయం, నడికుడి క్రాస్ రోడ్డు వద్ద కాళికాదేవీ ఆలయం వద్ద భక్తులు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులచే నూతన పంచాంగ శ్రవణాన్ని విన్నారు. ఉగాది సందర్భంగా పలు దేవాలయాల వద్ద ఉగాది పచ్చడి ప్రసాదాన్ని భక్తులకు అందించారు. ఉగాది పర్వదినాన్ని ఆనందోత్సాహాల నడుమ కుటుంబసభ్యులతో గడిపారు.

## ఉగాది సందర్భంగా వాలీబాల్ పోటీలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివాసీ ఉన్నత ఉద్యోగి కొర్సా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. అచుత్యాపురం, గంగోలు గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న గ్రామాల క్రీడాకారులకు ఈ వాలీబాల్ పోటీలు నిర్వహించారు. తొలుత అచ్యుతాపురం గ్రామసర్పంచ్ తెల్లం కృష్ణవేణి, ఉపసర్పంచ్ నాగమణి, ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామరాజు, ఈ వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో గెలుపొంది ప్రథమ బహుమతిని అచ్యుతాపురం టీం కైవసం చేసుకోగా .. రెండవ బహుమతిని అచ్యుతాపురం బీ.టీం కైవసం చేసుకుంది. విజేతలకు నిర్వహకులు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు మాట్లాడుతూ .. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఆయన అన్నారు.

## నేడు, రేపు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పరిశీలించనున్న నాక్ కమిటీ బృందం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త ::

భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గురు, శుక్ర వారాలలో నాక్ కమిటీ బృందం పరిశీలించనుంది. కళాశాల సందర్శన అనంతరం కళాశాలకు గ్రేడింగ్ ఇవ్వనుంది. ఏ గ్రేడ్ వస్తే ప్రభుత్వ డిగ్రీ కళాశాల రూపురేఖలు మారనున్నాయని, కళాశాలకు బంగారు భవిష్యత్తు కలుగుతుందని, ఎంతో మంది పేద డిగ్రీ విద్యార్ధులకు న్యాయం జరుగుతుందని, విద్యార్థులు ఇంకా ఉన్నత విద్యలో బ్రహ్మాండంగా రాణించే అవకాశం ఉంటుందని పూర్వ విద్యార్ధుల సంఘం ఆశాభావం వ్యక్తం చేసింది. కావున కళాశాల ప్రగతికి పాటుపడదామని, నాక్ కమిటీ బృందం పరిశీలనలో పూర్వ విద్యార్ధులు కూడా పాల్గొని కళాశాల గొప్పదనాన్ని చాటుదామని పిలుపునిచ్చారు.

## శ్రీదాసాంజనేయ స్వామి వారి ఆలయ అభివృద్ధికి I కేజీ వెండి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణం తాతగుడి సెంటర్ నందు గల శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయ అభివృద్ధిలో భాగంగా బుధవారం యశోద రాంబాబు లీలావతి దంపతులు, వారి కుటుంబ సభ్యులు స్వామివారి వెండిరుద్రాక్ష మండపము చేయించుటకు 1కేజీ వెండిని విరాళముగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శ్రీతోట శేషు, కార్యదర్శి కటుకూరి హరిబాబు, కోశాధికారి గుడుమాసు లక్ష్మణ్‌కుమార్, సహాయ కార్యదర్శి నంగి శ్రీనివాస్, కమిటీ సభ్యురాలు లక్ష్మీప్రసన్న, ఆలయ అర్చకులు కిరణకుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న అరుణాచలంలో రుద్రాక్షలతో అలంకరణ

**-అరుణాచలేశ్వర స్వామి వారికి దర్శించుకున్న భక్తులు**

**-శివనాగస్వామిచే పంచాంగ శ్రవణం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ, సహస్ర లింగ, స్పటిక లింగక్షేత్రం చిన్నఅరుణాచలంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి రుద్రాక్షలతో



లింగాలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశోభకృతనామ సంవత్సరంలో అందరికి శుభములు జరగాలని, సాక్షాత్తు పరమేశ్వరుడి నేత్రం నుండి ఉద్భవించి పరమేశ్వరుడితో సమానమైన రుద్రాక్షను మెడలో వేసుకుని రక్షణ పొందాలని, ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి భక్తులకు తెలిపారు. బుధవారం ఉదయం నాలుగు గంటల నుండి అరుణాచలేశ్వర స్వామి వారికి అభిషేకములు, 12 జ్యోతిర్లింగాలకి, 12 రుద్రాక్ష మండపాలలో అలంకరణ, భక్తులచే 12 రుద్రాక్షలు, 12 జ్యోతిర్లింగాల వద్ద సమర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఉచితంగా ఒక రుద్రాక్షను ఆలయ నిర్వాహకులు ప్రసాదంగా ఇచ్చారు. సాయంత్రం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామిచే పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే భక్తులు స్వయంగా జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వనాధుని శివలింగానికి ధాన్యాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని రుద్రాక్షలతో అలంకరించిన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు చెల్లించాలి : టిపిటిఎఫ్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలతో పాటుగా అన్ని మేనేజ్మెంట్లలోని ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ ఈనెల 24న సాయంత్రం నాలుగు గంటలకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా ట్రెజరీ కార్యాలయం ముందు యుఎస్‌పిసి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బుటారి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు తాటి సత్తిబాబు, ఉపాధ్యాయదర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి ఉపాధ్యాయులను కోరారు. స్థానిక టిపిటిఎఫ్ కార్యాలయంలో బుధవారం జరిగిన భద్రాచలం



ప్రాంత జిల్లా కమిటీ సభ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేటాయించిన బడ్జెట్ ఉన్నప్పటికీ గత మూడు నెలలుగా ఎయిడెట్ టీచర్లకు వేతనాలు ఇవ్వడం లేదాని, గిరిజన సంక్షేమ శాఖలోని ఉపాధ్యాయుల, సిఆర్టిల, గురుకులాల ఉపాధ్యాయుల, ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల సప్లిమెంటరీ వేతనాలు, సెలవు జీతాలు, టిఎస్‌జిఎల్ఐ, జిపిఎఫ్ క్లైములు, పిఆర్సీ బకాయిలు, మెడికల్ రియింబర్స్మెంట్, పెన్షన్ బకాయిలు తదితర బిల్లులన్నీ నెలల తరబడి మంజూరు కావటం లేదని, ఉపాధ్యాయ సంఘాలు పదే పదే ప్రాతినిధ్యం చేసిప్పటికీ ఫలితం లేకపోవడం, పది రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగింపు కొస్తున్నా బకాయిలు చెల్లింపులు చేసేటందుకు ఆర్థిక శాఖ చొరవ చూపటం లేదని, మార్చి 23వ తేదీ లోపు ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు, పెండింగ్ బిల్లులన్నీ చెల్లింపులు చేయకుంటే, యుయస్పీసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు మార్చి 24న జిల్లా ట్రెజరీ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని, మార్చి 28న హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి మహాధర్నాకు జిల్లా నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు హాజరవుతారని వారు తెలిపారు.

# స్ఫూర్తి కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఉగాది అవార్డ్సప్రధానోత్సవం

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 22 ప్రభాతవార్త:

నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్లో స్ఫూర్తి కల్చరల్ అకాడమీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఉగాది అవార్డ్సప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, కళాపరిషత్ చైర్మన్ చైర్మన్ నాగబత్తిని రవి, మహిళా ప్రాంగణం అధికారి వేల్పుల విజేత, నాగపట్నం రవి, ఏఆర్ఓ ఖమ్మం అర్బన్ బాలబత్తుల శిరిన్మయిలు పాల్గొని జ్యోత్రి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉగాది పండుగను




పురస్కరించుకొని పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య దంపతులకు, సాకిని రామచంద్రయ్యలతో పాటు గిన్నిస్ రికార్డు గ్రహీత సింధు తేజస్వి, ప్రముఖ రచయిత్రి గాజుల భారతి శ్రీనివాస్, నాట్యమయూరి మీనా ఏలూరి, జాతీయ అవార్డు గ్రహృత వి.ఎన్. మల్లీశ్వరి, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ యండి. షఫీయుజమలకు స్ఫూర్తి కల్చరల్ అకాడమీ ఉగాది అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కళలు అంతరించిపోతున్న ఈ సమయంలో స్ఫూర్తి కల్చరల్ అకాడమీ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయంమని, జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకుని దానికి తగినట్లుగా కృషిచేస్తే సత్ఫలితాలను, గుర్తింపును సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జ్యోతి నివవాస్ అంద విద్యార్థులకు ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షుడు నాగబత్తిని రవి 5వేల రూపాయలు, స్ఫూర్తి కల్చరల్ అకాడమీ ఫౌండర్, ఆర్గనైజర్ మామిడి వినయ 5వేలను నగదు రూపంలో అందించారు. చిన్నారులు శ్వేతవర్షిణి, సాహితి, మామిడి యస్వితలు చేసిన నృత్యాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.



# అకాల వర్షాలతో వలస కూలీలు తిరుగుపయనం

**-కమిషన్ దారులు పట్టించుకోకపోవడంతో బస్సు కోసం పడిగాపులు**



చంద్రుగొండ, మార్చి 22 - (ప్రభాతవార్త): గత నాలుగైదు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలతో పాటు మండలంలోని వలస కూలీలకు సరైన వసతులు కల్పించకపోవడంతో వారు తమ రాష్ట్రాలకు వెళ్లేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. వాస్తవానికి వలస కూలీలు మండలానికి రావాలంటే ఒక మధ్యవర్తి ద్వారా వస్తుంటారు. వారిని తీసుకురావడం తీసుకుపోవడం రవాణా ఖర్చులు మధ్యవర్తే భరిస్తుంటాడు. అందుకుగాను వలస కూలీలు కోస్తున్న తోటల నుంచి ఎకరానికి రూ.2 వేలు నుంచి రూ.3 వేల వరకు కమిషన్ తీసుకుంటూ వారు చెప్పిన తోటలకు మాత్రమే వీరు కోస్తుంటారు. అదే విధంగా ఈ ఏడాది కూడా చంద్రుగొండ మండలంలో వేల సంఖ్యలో వలస కూలీలు ఉన్నారు. అందులోనే భాగంగా రావికంపాడు గ్రామానికి చెందిన ఒక కమీషన్ దారుడు వీరిని తీసుకొచ్చి తోటలు అయిపోయిన అనంతరం వదిలేశాడు. అకాల వర్షాలకు సరైన వసతులు కల్పించకపోవడంతో బుధవారం చేసేదేమీ లేక దాదాపు వందమందికి పైగా వలస కూలీలు చంద్రుగొండ బస్టాండ్ ప్రాంతంలో ఒక షాపు ముందు కూర్చొని కుంట బస్సు కోసం పడిగాపులు కాస్తున్నారు. వారిని వార్తా రిపోర్టర్ పలకరించగా కమిషన్ దారుడు సహకారంతో తోటలు కోసామన్నారు. అకాల వర్షాల వల్ల సరైన వసతులు లేకపోవడంతో అదేవిధంగా మా రాష్ట్రంలో అతి ముఖ్యమైన పంట ఇప్పు పూలు ప్రారంభం కావడంతో తమ రాష్ట్రం వెళ్లేందుకు కుంట బస్సు కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఇలా మండలంలోని వలస కూలీలకున రైన వసతులు కల్పించక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మరికొందరైతే కూలీ డబ్బులు ఇప్పించడంలో జాపనయం చేయడంతో పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి డబ్బులు వసూలు చేసుకున్న ఘటనలు కూడా లేకపోలేదు. ఇలాంటి ఘటనలే మండలంలో మరికొన్ని జరిగితే వచ్చే ఏడాది వలస కూలీలు రావడం కష్టమే అన్నట్లు పలువురు రైతులు వాపోతున్నారు. వలస కూలీలు మండలానికి రాకపుటతే రైతుల పండించిన పంటలు లోకల్ కూలీలకైతే సగానికి పైగా కోత కూలీలకే పెట్టాల్సి వస్తుందని, వలస కూలీలకు సరైన వసతులు కల్పించి వారికి ఇవ్వాల్సిన కూలీ పైసలు ఇచ్చి వారి రాష్ట్రాలకు క్షేమంగా పంపించాలని తెలిపారు.




## ఎడవల్లికి పండుగ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

పాల్వంచ, మార్చి 22 - (ప్రభాతవార్త):



టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణను శోభకృత్ నామ సంవత్సరం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పాల్వంచలోని ఆయన నివాసంలో కలిసి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, చాంద్‌పాషా, చారీ, పైడిపల్లి మనోహర్, చంద్రగిరి సత్యనారాయణ, రాము నాయక్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

పాల్వంచ, మార్చి 22 - (ప్రభాతవార్త):



అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని మందెరికలపాడు గ్రామంలో వర్షానికి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల కురిసిన వర్షాలతో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందని, ఒక వైపు రైతుల పెట్టుబడులు భారీగా పెరిగిపోయాయని ప్రభుత్వాల నుంచి సహాయం అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొట్టదశలో ఉన్న వరి సహా కోసి ఆరబెట్టిన పంటలు ధ్వంసం అవుతుండటంతో ఆరుగాలం రైతు పడిన శ్రమ వృదా అయిందని, పంట నష్టంపై ప్రభుత్వం నుంచి కానీ, వ్యవసాయ విభాగం నుంచి కానీ ఎటువంటి ప్రకటన రాకపోవడంతో రైతుల్లో ఆందోళన కలిగిస్తుందన్నారు. గతంలో ఇలాంటివిపత్తుల సమయంలో రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర బృందాలను రప్పించి క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనా వేయించి రైతులకు పరిహారం అందేలా చూడాలని కోరారు. కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, యూసుఫ్, మల్లూరి నర్సమ్మ, బానోత్ మోహన్, భూక్యా మంంగి, కురెల్లి వెంకటచారీ, కాటి సరళ పాల్గొన్నారు.

## ఇఫ్టూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

జూలూరుపాడు, మార్చి 22 - (ప్రభాతవార్త):




ఈ నెల 25, 26, 27 తేదీల్లో మంచిర్యాలలో జరిగే ఇఫ్టూ తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభలను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని గుండెపుడి గ్రామంలో రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం గోపాలరావు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఈ మహాసభలో చర్చించడంతో పాటు గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, వెంకటేశ్వర్లు, పుల్లమ్మ, బత్తుల రమణ; ప్రశాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## చుంచుపల్లి తండాలో ప్రారంభమైన పెద్దమ్మతల్లి జాతర

చుంచుపల్లి, మార్చి 22 - (ప్రభాతవార్త):



తండాలో గిరిజన సంప్రదాయ పెద్దమ్మతల్లి జాతర చుంచుపల్లి తండాలో ఘనంగా ప్రారంభమైంది. 14 రోజుల పాటు అత్యంత వైభవంగా గిరిజన సంప్రదాయ పద్దతిలో ఈ వేడుకలు నిర్వహించడం జరుగుతుంది. ఏప్రిల్ 1వ తేదీన శనివారం సాయంత్రం 3 గంటలకు పెద్దమ్మతల్లి కొలుపు సరుగులు తీసుకురావడం అనంతరం తెల్లవారు ఏప్రిల్ 2వ తేదీన జాతర ఉంటుందని చెప్పారు. అమ్మ వారి కలానయణం, అగ్గిపుల ప్రవేశంతో జాతర ముగుస్తుందని, ఈ జాతరకు వివిధ గ్రామాల ప్రజలు సుమారు 5 వేల మంది వరకు వస్తారని, ఘనంగా జాతర ముగింపు వేడుకలు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## పాపకొల్లు ఆలయంలో పంచాంగ శ్రవణం

జూలూరుపాడు, మార్చి 22 - (ప్రభాతవార్త):

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మండల పరిధిలోని పాపకొల్లు శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు తేవీకచర్ల మధుకుమార్ శర్మ భక్తులకు పంచాంగ శ్రవణం చదివి వివనిపించారు. ఏడాది పాడిపంటలతో సుఖశాంతులతో ప్రజలు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు ధరావత్ రవీంద్రబాబు, బానోత్ సక్రు నాయక్, అరికల నరసింహారావు, సున్నం పిచ్చాచారీ, ధర్మరాజుల సత్యనారాయణ, కడియాల పుల్లయ్య, ఊడల వెంకటేశ్వర్లు, శ్రీనాదరాజు నాగరాజు, నిమ్మటూరి ముత్తయ్య, రాయి విష్ణుమూర్తిలు పాల్గొన్నారు.



# బేషరతుగా తీన్మార్ మల్లన్నను విడుదల చేయాలి

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

కొత్తగూడెం, మార్చి 22 - (ప్రభాతవార్త): బేషరతుగా తీన్మార్ మల్లన్నను తక్షణమే విడుదల చేయాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్నను తక్షణం విడుదల చేయాలని, అసలు మల్లన్న చేసిన తప్పు ఏంటని, నిజం నిర్భయంగా చెప్పడమా, ప్రభుత్వ అధికారులు అక్రమాలకు పాల్పడితే వాటిని ఖండించినందుకా అని ఆయన ప్రశ్నించారు. పేదల జీవితాలతో అధికారులు వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నందుకా... ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడితే వాటిని ప్రజలకు ప్రభుత్వానికి తెలియజేసినందుకా అని అడిగారు. పేదలకు ప్రభుత్వ అధికారులు లంచాలకు పాల్పడితే ప్రజల కళ్లకు కట్టినట్లు అతని టీవీ ఛానల్‌లో చూపించాడని, పోలీస్ యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే విధంగా వారికి న్యాయం జరిగే



విధంగా చేరశారు తప్పు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడలేదని అన్నారు. ప్రభుత్వం ప్రజలపై వ్యవహరిస్తున్న నిరంకుశ పాలన ఎండకట్టారు. ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చక ప్రజలను ప్రభుత్వం ఏ రకంగా ఇబ్బందులకు పాల్పడుతుందో అనేది ప్రజలకు తెలియజెప్పాడని, ప్రభుత్వ అధికారులు చేస్తున్న అవినీతిని బయటపెడుతుంటే వాస్తవాలు బయటకు తీసుకొస్తే అరెస్టు చేస్తారా అని కేసీఆర్‌కి సవాల్ విసిరారు. మల్లన్న అరెస్టు అప్రజాస్వామికం అని, తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# చిలకయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

పెన్‌పహాడ్, మార్చి 22, (ప్రభాతవార్త):
మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ కొండేటి రజిని సుధాకర్ మామ కొండేటి చిలకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి వారి గృహానికి విచ్చేసి చిలకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ చిలయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, నాగార్జున, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, ఒగ్గు గోపి, ఇద్దు నాయకులు మామిడి అంజయ్య, పొదిల నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ గుడి అర్చకులు మూల వెంకటగిరిచే పంచాంగం

ఆత్మకూర్‌ఎస్, మార్చి 22, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని నసీంపేట గ్రామ పంచాయితీ ఆవరణలో జ్యోతిష్య పండితులు హనుమాన్ గుడి అర్చకులు మూల వెంకటగిరి చే పంచాంగ శ్రవణం జరపడింది గ్రామస్తులు ఈ శోభకృత్ నామ సంవత్సరం వ్యవసాయ పనులకు అనుకూలంగా ఉందా లేదా సకాలంలో వర్షాలు పడతాయా అని ఈ సంవత్సరం వాతావరనం అనుకూలంగా ఉందా అనే విషయాల గురించి తెలుసుకోవడంతో పాటు వారి యొక్క రాశిఫలాలను కూడా తెలుసుకోవడం జరిగింది. అనంతరం హనుమాన్ గుడి అర్చకులు వెంకటగిరి వారి పేరిట గోత్రనామాలతో అర్చనలు చేయడం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ములకలపల్లి రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మూల ఎల్లయ్య, రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ బోయిన ఐలయ్య, మామిడి వెంకన్న, దాసరి మన్సూరు, వంగవీటి శ్రీనివాసరావు, కాంపాటి సైదులు, అరెపెల్లి తిరుపతయ్య, లింగాల వెంకన్న, సుక్కయ్య, లక్ష్మమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

నూతనకల్, మార్చి 22, (ప్రభాతవార్త):



మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం ఉగాది పండుగ పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు శోబకృత నామ సంవత్సరం సంరద్భంగా వేకువ జామునే ప్రజలు స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మామిడి తోరణాలతో ఇంటిని అలంకరించారు. షడ్రుచుల ఉగాది పచ్చడిని ఇంటిలిపాది సేవించారు. తీపి, వగరు, ఉప్పు, కారం, చేదు, పులుపు, కలిగిన ఉగాది పచ్చడిని ఆనందంగా సేవించారు. సాయంత్రం ఆయా గ్రామాల్లో దేవాలయాల్లో ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకొని శోభాకృత నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణ కార్యక్రమాలు నిర్వహించారు. పండితులు ఈ సంవత్సవం ఏ ఏ రాశుల వారికి ఆదాయం , వ్యయం పూజ్యం, అవమానాలు ఎలా ఉన్నాయో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, ఆలయ చైర్మన్ పళ్ల వెంకన్న, సర్పంచులు తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, చూడి లింగారెడ్డి, ఎంపీటీసీలు పన్నాల రమమల్లారెడ్డి, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ తగాదాలతో వృద్ధుడి ఆత్మహత్య

తుంగతుర్తి, మార్చి 22, (ప్రభాతవార్త):
ఆస్తి విషయంలో కుటుంబ తగాదాలతో వృద్ధుడు తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామపంచాయితీలో బుధవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ డానియల్ తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన బానోతుటాకురు వయసు 60 సంవత్సరాలు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉదయం 11 గంటలకు ప్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు అని తెలిపారు. మృతుడికి భార్య ముగ్గురు కుమారులు కలరు. గత కొన్ని రోజులుగా ఇంట్లో ఆస్తి విషయంలో కుటుంబ తగాదాలు జరుగుతున్నది దీంతో తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడు భార్య బానోతు పులమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మండలంలో ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

తుంగతుర్తి, మార్చి 22, (ప్రభాతవార్త):



మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం ఉగాది పండుగ పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు శోబకృత నామ సంవత్సరం సంరద్భంగా వేకువ జామునే ప్రజలు స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మామిడి తోరణాలతో ఇంటిని అలంకరించారు. షడ్రుచుల ఉగాది పచ్చడిని ఇంటిలిపాది సేవించారు. తీపి, వగరు, ఉప్పు, కారం, చేదు, పులుపు, కలిగిన ఉగాది పచ్చడిని ఆనందంగా సేవించారు. సాయంత్రం ఆయా గ్రామాల్లో దేవాలయాల్లో ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకొని శోభాకృత నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణ కార్యక్రమాలు నిర్వహించారు. పండితులు ఈ సంవత్సవం ఏ ఏ రాశుల వారికి ఆదాయం , వ్యయం పూజ్యం, అవమానాలు ఎలా ఉన్నాయో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజలు పెద్దఎత్తున్న పాల్గొన్నారు.

## నూతన కురుమ సంఘం కమిటీకి ఘనంగా సన్మానం

ఆలేరు, మార్చి 22, (ప్రభాతవార్త):
ఆలేరు పురపాలక సంఘంలో 6వ వార్డు బహదూర్ పేట కురుమ సంఘం ఇటీవల నూతన కమిటీని లాటరీ పద్ధతి ద్వారా ఎన్నుకోవడం శ్రీ శుభకృత్ ఉగాది నామ సంవత్సరం సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టడంతో కురుమ సంఘం అధ్యక్షులుగా బీదని కొమురయ్య పెద్ద కురుము వస్పరి నర్సయ్య, పూజారిగా కుక్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పర్ల మహేష్, ప్రధాన కార్యదర్శి వస్పరి బాలరాజు, కార్యదర్శులుగా కుక్ల నర్సింహులు, కుక్ల జహంగీర్, శ్రీశైలం, చిన్న వెంకటేష్‌లను కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, మాజీ కురుమ సంఘం అధ్యక్షులు కులపెద్ద సిద్దులు ఆధ్వర్యంలో బుధవారం బీరప్ప గుడి ఆవరణంలో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుక్ల వెంకటేష్, జెట్టా బాలనర్సయ్య, కుండే సంపత్, కుక్ల సిద్దులు, వస్పరి బాలయ్య, బాలస్వామి, బెజటి బాలయ్య, వస్పరి నర్సయ్య, బండు రాజమల్లయ్య, పల్లె మహేస్, తదితరులు పాల్గొన్నారు.



## జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి: నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్, మార్చి 22, (ప్రభాతవార్త):



సీపీఎం జనయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని భక్తళ్లపురం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రములోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు జరుగుతున్న జన చైతన్యయాత్రలో భాగంగా ఈనెల 25, 26 తేదీల్లో సూర్యాపేట జిల్లాలో కోదాడ నుండి హుజూర్ నగర్, నేరేడుచర్ల మీదుగా మిర్యాలగూడెంకు చేరుకుంటుందని నెమ్మాది తెలిపారు. బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా సీపీఎం చేస్తున్న పోరాటాలకు లౌకిక, ప్రజాతంత్ర శక్తులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు అడివయ్య, పీరయ్య, రమేష్, గోపయ్య, చిరు సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం



పెన్‌పహాడ్, మార్చి 22, (ప్రభాతవార్త):
మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన కొండేటి బిక్షపతి కుమార్తె అనారోగ్యంతో మృతి చెందగా అదే గ్రామానికి చెందిన పేర్ల గణేష్ యాదవ్ గత వారం రోజులుగా హాస్పిటల్‌కు తిరిగి ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్న బిక్షపతి కుటుంబానికి అండగా నిలిచారు. ఆర్థికంగా వారి కుటుంబాన్ని ఆదుకోవడం కోసం 25 కేజీల బియ్యం, నిత్యావసర ఖర్చుల నిమిత్తం రూ.2000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బిక్షపతి కుటుంబ సభ్యులు దాతకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెం దేవాలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం

అర్వపల్లి, మార్చి 22, (ప్రభాతవార్త):
జాజిరెడ్డిగూడెం శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో బుధవారం ఉగాది పర్వదినం పురస్కరించుకొని శుభకృత్ నామ సంవత్సరం పంచాంగం శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మోత్కూరు సోమయ్య శాస్త్రీ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం పంచాంగ శ్రవణం పఠించారు. ఈ సంవత్సరం ఆదాయం, వ్యయ, రాజ్యపూజ్యం, అవమానాలు ఏ రాశి వారికి ఎలా ఉన్నాయో వివరించారు. గ్రామస్తులు కూర జహంగీర్, మీలా వెంకన్న, కూర శంకర్, మూఢ సాయిలు, గోపాల్, పాక వీరేస్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింగరేణిలో క్రీడలకు అధిక ప్రాధాన్యత : జీఎం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి సంస్థలో క్రీడలకు, క్రీడాకారులకు యాజమాన్యం అధిక ప్రాధాన్యతనిస్తుందని ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. 2022-23 వార్షిక సంవత్సరంలో నిర్వహించిన వర్క్ పీపుల్ స్పోర్ట్ అండ్ గేమ్స్ అసోసియేషన్ వార్షికోత్సవం జేకే కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ 24 ఏరియాలోని రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో క్రీడాకారులకు అన్ని ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని, క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుద్యం పెరుగుతుందని, ప్రస్తుతం ఉన్నటువంటి కాలానికి అనుగుణంగా ప్రతి ఉద్యోగి తనకు వెసులుబాటు ఉన్న సమయంలో ఖచ్చితంగా రోజుకు 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని, అదే విధంగా సంక్షేమంలో భాగంగా స్థానిక 24 ఏరియా గ్రౌండ్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, క్రీడాకారులు, ఉద్యోగుల అభ్యర్థన మేరకు జేకే కాలనీలోని సింగరేణి పాఠశాల గ్రౌండ్‌లో త్వరలోనే నూతన ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఉత్పత్తిలోనే కాక సంక్షేమంలో కూడా సింగరేణి సంస్థ ఎప్పుడూ ముందంజలో ఉంటుందని, కార్మికుల సంక్షేమంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. తదుపరి వివిధ క్రీడల్లో గెలుపొందిన ఉద్యోగులను అభినందించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాస్, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు జి.శ్రీహరి, పి.కృష్ణ, కె.సాయిస్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆరోగ్య సమాచారం ఆన్‌లైన్ చేయాలి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలోని ఉద్యోగుల ఆరోగ్య సమాచారాన్ని శాప్ ద్వారా ఆన్‌లైన్‌లో వివరాలు పొందుపరచాలని సింగరేణి ఐటీ విభాగం డీజీఎం హరిశంకర్ తెలిపారు. ఉద్యోగుల ఆరోగ్య వివరాల సమాచారాన్ని శాప్ ద్వారా ఆన్‌లైన్ చేసే విధానంపై స్థానిక వైసీవోఏ క్లబ్‌లో సీనియర్ పర్సనల్ ఆఫీసర్లకు గనులు, డిపార్మెంట్ల క్లర్కులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల వివరాలను ఇక మీదట ఆన్‌లైన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల వ్యాధుల వివరాలు, ప్రస్తుతం ఉన్న రోగి ఆరోగ్య పరిస్థితి, అనారోగ్యంతో ఉన్న ఉద్యోగికి అందుతున్న వైద్యం, మందుల వివరాలు, సలభంగా తెలుసుకునే అవకాశం ఉందని హరిశంకర్ తెలిపారు. ఏరియాలోని ఉద్యోగుల వివరాలు ఆన్‌లైన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాస్, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం వర్క్‌షాప్ శేఖర్‌బాబు, డీవైసీఎంవో మల్లారెడ్డి, మైన్ సేఫ్టీ ఆఫీసర్లు శివప్రసాద్, రాజు, డిప్యూటీ మేనేజర్ ఐటీ నాగదీప, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు జి.శ్రీహరి, కె.సాయిస్వరూప్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఇల్లెందు పట్టణ అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి నియామకం

**ఇల్లెందు, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ఇల్లెందు పట్టణ అధ్యక్షుడిగా నాదెండ్ల శ్రీనివాసరెడ్డిని నియమిస్తూ ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మనోహర్ తివారిని నియమించారు. గతంలో నియామకమైన అధ్యక్షుడి రాజీనామాతో ఖాళీ ఏర్పడిన పార్టీ పదవిని భర్తీ చేశారు. నియామక ఉత్తర్వులను మాజీ పట్టణ అధ్యక్షుడు కొక్కు నాగేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్ జేకే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కోట మైసమ్మ జాతరలో భక్తులకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ



**కామేపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయంలో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అనుచరుడు, డీసీసీబీ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వందలాది మంది భక్తులకు బుధవారం పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం దేవాదాయ శాఖ పరిశీలకులు ఆర్.సమత, ఆలయ నిర్వహణాధికారి నల్లమోతు శేషయ్య, ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, సర్పంచ్ బొడ్డు కాంతమ్మ, స్థానిక ఉప సర్పంచ్ రాయల చిన్న వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు రెడబోతు గోపిరెడ్డి, జిల్లా నాయకులు షేక్ ఫత్తే మహ్మద్, యలమద్ది నర్సింహారావు, భూక్యా నాగేంద్రబాబు, మేకల కవిత, దంపతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయం



**కామేపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయం భక్తులతో బుధవారం కిటకిటలాడిపోయింది. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ భక్తులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో 3రోజుల పాటు సాంప్రదాయబద్దంగా జాతర మహోత్సవం నిర్వహిస్తుండటంతో పెద్ద సంఖ్యలో భక్తజనం తరలిరావడంతో కిటకిటలాడిపోయింది. జాతరతో కోలాహలంతో పాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ మహోత్సవ వేడుకల్లో ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, ఖమ్మం దేవాదాయ, ధర్మాదాయ శాఖకు చెందిన పరిశీలకురాలు ఆర్.సమత, ఆలయ నిర్వహణాధికారి నల్లమోతు శేషయ్య, ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, సర్పంచ్ బొడ్డు కాంతమ్మ, ఉప సర్పంచ్ రాయల చిన్న వెంకటేశ్వర్లు, జాస్తిపల్లి ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్య, ఎంపీటీసీ మల్లెంపాటి నర్సింహారావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు ఆంతోటి అచ్చయ్య, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.




## ఎమ్మెల్యేకు పాలాభిషేకం



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని తూర్పుగూడెం గ్రామానికి చెందిన తండా వాసులు శాసనసభ్యులురాలు బానోత్ హరిప్రియ నాయక్‌కు బుధవారం పాలాభిషేకం చేశారు. పెగళ్లపాడు పంచాయతీలోని తూర్పుగూడెం గ్రామానికి చెందిన గ్రామస్తులకు ఎమ్మెల్యే చోరవతో 20లక్షల వ్యయంతో గ్రామంలో సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేసి రోడ్లను వేసినందుకు తండా వాసులు నాయకులు, యువకులు, మహిళలు రోడ్డు మీదనే పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జాటోత్ నరేష్‌నాయక్, ఆంగోత్ లచ్చానాయక్, బానోత్ రాందాస్‌నాయక్, జాటోత్ రవీందర్‌బాబు, మాలోత్ లింగా, లునావత్ రాంచంద్‌నాయక్, అంగోత్ మంగీలాల్, బిచ్చానాయక్, దస్రు, బిక్కులాల్, నాగేష్, కేవుల్యా, హీరాలాల్, రవి, శివ, లాలు, ద్వాలి, రాజీ, లక్ష్మి, కాంతి, సునిత, రుక్కా, బుల్లీ, గౌతమి, సక్కి, ఈరి, బుజ్జి, శారద, దేవమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని బేతంపూడి గ్రామ పంచాయతీ నుంచి కోటల్ల గ్రామం వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా పరిషత్ చైర్మన్ కోర కనకయ్య బుధవారం శంకుస్థాపన చేశారు. ఆనంతరం బేతంపూడి గ్రామంలో ఉనన లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో కోరం దంపతులు తెలుగు నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సొసైటి చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు, స్తానిక సర్పంచ్ బాబు, నాయకులు కోరం సురేందర్, ఈది గణేష్, మోకాళ్ల పోషాలు, బానోత్ భద్రు, రేఖా , ఉప్పలయ్య, బోడ మంగీలాల్, భూక్య సర్ధార్, బానోత్ రవి, సతీష్, గడ్డం మధురెడ్డి, శివాజీ, పూర్ణ చందర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నష్ట పోయిన రైతాంగానికి నష్ట పరిహారం చెల్లించాలి

**టేకులపల్లి,ప్రభాతవార్త:** ఆకాల వర్షంతో పంట నష్ట పోయిన రైతాంగానికి వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని లంబాడీల ఐక్య వేధిక రాష్ట్ర నాయకుడు మూడ్ అనిల్ నాయక్ ప్రభుత్వంను బుధవారం డిమాండ్ చేశారు. ఆరు కాలం కష్ట పడి పండించిన పంటలు గులాబీ తుఫానుతో పంటలన్ని నేలమట్టమై తడిసి ముద్దయి చేతికి రాకుండా పోయిందని, రైతు గుండెపై పిడుగు పడిన విధంగా ఈదురు గాలులు , రాళ్ల వర్షంతో పంటలు పూర్తిగా ద్వంసం కావడంతో రైతులు తీవ్రంగా నష్ట పొయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సర్వే చేయించి నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## నారేప కర్ర పట్టివేత

**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలో కోయగూడెం పంచాయతీ పరిధిలోని హన్మతండా గ్రామ సమీపంలో రెండు లక్షల యాభైవేల రూపాయల విలువ గల నారేప కర్ర పట్టుకున్నట్లు టేకులపల్లి ఫారెస్టు రేంజ్ అధికారి ముక్తార్ హూస్సేన్ బుధవారం తెలిపారు. హన్మతండా గ్రామంలో విశ్వసనీయ సమాచారంతో తనిఖీ నిర్వహించగా రెండు లక్షల యాభైవేల రూపాయల విలువైన నారేప కర్ర దొరికినట్లు తెలిపారు. పట్టు పడిన నారవేప కర్రను ఇల్లందు డిపోకు తరలించినట్లు తెలిపారు. ఈ తనిఖీలో ఫారెస్టు సెక్షన్ అధికారి బానోత్ శ్రీను, పానుగోత్ దేవ్‌సింగ్, బిడ్ అధికారులు సున్నం నగేష్, రామ్మూర్తి, మోహన్, డ్రైవర్‌శ్రీను పాల్గొన్నారు.




# వాసవి దేవాలయంలో పంచాగ శ్రవణం





*అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):* తెలుగు నూతన సంవత్సర వేడుకలను అశ్వారావుపేట మండల వ్యాప్తంగా బుధవారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం(ఉగాది) సందర్భంగా భక్తులు తెల్లవారుఝామునుండే పలు ఆలయాల వద్దకు బారులు తీరారు. పట్టణ పరిధిలోని కన్యకాపరమేశ్వరి ఆలయం, కోనేటిచెరువు వద్దగల శివాలయం, బస్టాండ్ సెంటర్‌లోని లక్ష్మీగణపతి ఆలయం, రామాలయం, జంగారెడ్డి గూడెం రోడ్‌లోని శిరిడీ సాయిబాబ ఆలయం, అమ్మవారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజా కార్యక్రమాలు, అర్చనలు నిర్వహించారు. ఉగాది పర్వదినం నేపథ్యంలో ఇళ్ళ వద్ద గృహిణులు ఉగాది పచ్చడిని పంచుతూ తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**ఆలయాల్లో పంచాంగ శ్రవణం:** తెలుగు శోభకృత్ నామ సంవత్సరం పురస్కరించుకొని స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం వద్ద పంచాంగ శ్రవణను నిర్వహించారు. పురోహితులు బాచిమంచి వాసుదేవ శర్మ పంచాగ శ్రవణం చదివి వినిపించారు. అనంతరం ఆయనను దేవస్థాన అధ్యక్షులు ముత్తా సుమాకర్, ఇతర సభ్యులు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## బిఆర్ఎస్ పార్టీలో 200ల కుటుంబాలు చేరిక



*అశ్వారావుపేట రూరల్, మార్చి 22 (ప్రభాతవార్త):* స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వినాయకపురం గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం వినాయకపురం గ్రామంలో నల్లపు లీలా ప్రసాద్ ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో 200ల కుటుంబాలకు చెందిన వారు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువ కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన వారు పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం అని, ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని విధాలా అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి పుల్లారావు, నాయకులు పైడి వెంకటేశ్వరావు, రావు జోగేశ్వరరావు, బీరం వెంకటేశ్వరావు, చిన్నంశెట్టి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయం వద్ద ఫ్లడ్‌లైట్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే





*అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):* మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి జాతర వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆలయ కమిటీ మెచ్చాను ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలతో ఘనంగా ఆహ్వానించింది. కాగా మెచ్చా అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వంత ఖర్చులు రూ. 9లక్షలతో ఏర్పాటు చేసిన పర్మినెంట్ ఫ్లడ్‌లైట్‌లను ఎమ్మెల్యే స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సొసైటీ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, ఆలయ ఇఓ ప్రకాషరావు, చైర్ పర్సన్ బీరం రమాదేవి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకుల పోతమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే





*దమ్మపేట, మార్చి 22 (ప్రభాతవార్త):* మండల పరిధిలోని మొద్దులగూడెం వద్ద వేంచేసి ఉన్న శ్రీ ఏకులపోతమ్మ తల్లి అమ్మవారిని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు దర్శించుకున్నారు. తెలుగు సంవత్సరాది శోభకృత్ నామ సంవతసరం పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మొద్దులగూడెం గట్టుమీదకాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ ఆడపడుచులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అన్ని వీధుల్లో సిసి రోడ్లు పోసినందుకు గాను ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరావు, దొడ్ద రమేష్, దొడ్ద నాగమణి, సున్నం రాము, సత్య, దొడ్ద శ్రీను, కోటగిరి పుల్లయ్య, యార్లగడ్డ బాబు, చిట్టిబాబు, గోపాలరావు, నాగబాబు, రాంబాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు సంవత్సరాది వేడుకలు

*దమ్మపేట, మార్చి 22 (ప్రభాతవార్త)*

మండలంలో తెలుగు నూతన సంవత్సరాది వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు దేవాలయాల్లో భక్తులు విశేష పూజా కార్యక్రమాలు జరిపారు. పలు ఆలయాల్లో ఉగాది వేడుకలు జరిపి పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడిని పంచిపెట్టడం జరిగింది. నూతన శోభకృత్ నామ సంవత్సరంలో తమ తమ జాతక వివరాలను పలువురు ఆసక్తిగా తెలుసుకున్నారు. అదే విధంగా స్థానిక అన్నపూర్ణ సహిత విశ్వేశ్వర ఆలయం, శిరిడిసాయిబాబ ఆలయం, అయ్యప్ప దేవాలయం, వేణుగోపాల స్వామి ఆలయంలో భక్తులు ఉదయం నుండి అధిక సంఖ్యలో పూజలు చేశారు.

## మదర్స-యే-ఇస్లామియా నూతన కమిటీ ఎన్నిక

*మరిపెడ, మార్చి22, (ప్రభాతవార్త)*

మున్సిపాలిటీ హౌసింగ్‌బోర్డులో ఉన్న మదర్సా-యె-ఇస్లామియా రౌజతుల్-బనాత్ బాలికల మదర్స ప్రిన్సిపల్ మౌలానా సాదిక్ హుస్సామి, హఫీజ్ సాజిద్‌ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షునిగా సయ్యద్ సర్వర్‌సాబ్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా షేక్ యాకుబ్‌పాషా, మహ్మద్ గౌసుద్దీన్, మహబూబ్, కార్యవర్గ సభ్యులుగా షేక్ అబ్బల్, షబ్బీర్, పాషామియా, అప్సర్, అయూబ్, ముక్తార్, అవేజ్, వలిసాబ్, హమీద్, హాఫీజ్, ఇమాముద్దీన్, మున్నూర్, యాకుబ్‌లు ఎన్నికయ్యారు. అధ్యక్షుడు సయ్యద్ సర్వర్ మాట్లాడుతూ.. బాలికల మదర్సా అభివృద్ధికొరకు తోడ్పడుతామన్నారు.

## విజయమారుతీశర్మ చే పంచాంగ పఠనం



*దమ్మపేట రూరల్ ,మార్చి22 (ప్రభాతవార్త :* శోభకృత్ నామ సంవత్సర తెలుగు ఉగాది పర్వదినం పురస్కరించుకొని బుధవారం స్థానిక సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో వేదపండితులు, గండపేరిండ ధారులైన కామవరపు విజయమారుతీ శర్మ చేత శోభకృత్ నామసంవత్సర ఉగాది పంచాంగ పఠనం గావించారు. దానిని భక్తులు భక్తిశ్రద్ధలతో అత్యంత ప్రీతిగా శ్రవణం చేశారు. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ పంచాంగ పఠనం చేస్తే ఎంత పుణ్యం లభిస్తుందో అంతకంటే ఎక్కువుగా శ్రవణం చేసిన వారికి కూడా ఫలితం ఉంటుందన్నారు. మొత్తం 12 రాశుల వారికి ఏఏ ఫలితాలు లభిస్తాయో, ఏఏ రాశులవారికి ఈ సంవత్సర కాలంలో దోషాలు ఉన్నాయో, వాటిని ఎలా నివృత్తి చేసుకోవచ్చునో వివరించారు. అనంతరం గ్రామ ఉపసర్పంచ్ దారా యుగందర్, మహంకాళి సత్యనారాయణ, భీమవరపు శ్రీనివాసరావు లు ముందుగా వాసవీక్లబ్ సభ్యులు,ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు పసుమర్తి రామభద్రరావు, శర్మను శాలువాతో సత్కరించారు. వేణుగోపాలస్వామి ఆలయంలో దైవదర్శనం అనంతరం శర్మ ను ఆలయకమిటీ అధ్యక్ష,కార్యదర్శులు పసుమర్తి వీరేశ్వరరావు, పసుమర్తి సత్యనారాయణ ల సమక్షంలో విశ్వేశ్వర స్వామి ఆలయకమిటీ చైర్మన్ దారా రమేష్ దంపతులు, దారా వెంకటేశ్వరరావు, సాయి, ఆలయఅర్చకులు పెదపాటి శ్రీనివాసా చార్యులు,దారా జ్యోతి, దారా ప్రసాద్, వసుమర్తి ముక్తేశ్వరరావు, బచ్చు రవికుమార్, ఉన్నారు.

## తాటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



*అశ్వారావుపేట రూరల్, మార్చి 22 (ప్రభాతవార్త):* మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆసుపాక గ్రామంలో పలు పార్టీలకు చెందిన 10 కుటుంబాల వారికి తాటి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తాటి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకకాలంలో రూ. 2లక్షల రైతు రుణమాఫీ, ఇందిరమ్మ రైతు భరోసా కింద రూ. 15వేలు, పంటలకు మెరుగైన మద్దతు ధర, ధరణి పోర్టల్ రద్దు, అందరి భూములకు రక్షణగా సరికొత్త రెవెన్యూ వ్యవస్థ, నూతన వ్యవసాయ విధానం పంటల ప్రణాళిక తీసుకురానున్నట్లు తెలిపారు. వీటికి ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగళ్ళపు చెన్నకేశవరావు, అంకత మల్లిఖార్జునరావు, పొట్టా రాజులు, సత్యవరపు బాలగంగాధర్, రామారావు, సింహాచలం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి



*అశ్వారావుపేట రూరల్, మార్చి 22 (ప్రభాతవార్త):* నవఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మర్యాద పూర్వకంగా కలుసుకొని తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం దమ్మపేట మండలంలోని తాటిసుబ్బన్నగూడెం మెచ్చా నివాసానికి వెళ్ళి శోభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యాలయంలో ఉగాది వేడుకలు





కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 22

మండల బిఆర్ఎస్ పార్టీ కారా ్యలయంలో బుధవారం శ్రీశోభకృత నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్‌ల ఆధ్వర్యంలో పూజారి సాయిశర్మ ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం నూతన తెలుగు సంవత్సరంలో వివిధ రాశులకు సంబందించి జరగబోయే ఫలితాలను పంచాంగం శ్రవణం ద్వారా వినిపించారు. శోభకృత్ నామ సంవత్సరంలో వైరా శాసనసభ్యులు రాములునాయక్‌కు రాజకీయాల్లో ఎదురులేని విధంగా అత్యున్నత స్తానాలకు ఎదుగుతారని అన్నిరంగాల్లో సంపూర్ణంగా రాణించటంతో పాటు ప్రజల మద్దతు ఉంటుందని వివరించారు ఈ కార్యక్రమంలో వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, జిల్లా దిశ కమిటి సబ్యులు, సర్పంచ్ బానోతు కుమార్, మండల బిసి సెల అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, వాంకుడోతు నరేష్, భూకా ్య రాంకిషోర్‌నాయక్, పుట్టా నాగేశ్వరరావు, చందర్, ఆదెర్ల రామారావు, కార్యాలయ ఇంచార్జి తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని అనేక గ్రామాలలో ఆలయాల వద్ద నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాదారం రామాలయంలో ఆలయ పూజారి సురేష్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఉగాది పచ్చడి అందజేయడంతోపాటు పంచాంగ శ్రవణం వినిపించారు. కారేపల్లి సాయిబాబాఆలయం, శివాలయాలతోపాటు మాణిక్యారం రామాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసారు.

# కబరిస్తాన్ నిర్మాణానికి నిదులు కేటాయించరూ...

**-గాజులతండాలో స్థలం ఉన్నా నిదుల లేమి**

**-విరాళాలు సేకరించినా నిర్మాణానికి సమకూరని నిధులు**

కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 22



సింగరేణి మండలం గుట్టకింద గుంపు పంచాయతీ గాజుల తండా గ్రామంలో కబరిస్తాన్ నిర్మాణానికి నిదులు కేటాయించకపోవడంతో పిల్లర్లతో అసంపూర్తిగా నిర్మాణపు పనులు నిలిచిపోయాయి. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. గాజులతండాలో 40కి పైగా ముస్లిం కుటుంబాలు నివసిస్తున్నారు. ముస్లింలకు ప్రత్యేక కబర్తిస్తాన్ లేకపోవడంతో గుట్టకింద గుంపు గ్రామ సమీపంలో దాత పర్సా పట్టాబిరామారావు ఎకరం భూమిని విరాళంగా ఇచ్చారు. ఎలాగైనా కబరిస్తాన్ నిర్మాణాన్ని పూర్తిచేయాలని బావించిన ముస్లిం కుటుంబాలు విరాళాలు సేకరించి పనులు ప్రారంభించారు సేకరించిన నిధులతో పిల్లర్లు లేపి నిధులు సరిపోకపోవడంతో అంతటితో నిలిపివేసారు ఇపుడు ఆ ప్రాంతం చుట్టుప్రక్కల యధేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి ఇదే పరిస్థితి కొనసాగితే విరాళం ఎకరం భూమి కాస్త కనుమరుగయ్యే అవకాశం లేకపోలేదు. దీంతో స్థలం ఉన్నా కబరిస్తాన్ నిర్మాణం చేపట్టలేకపోతున్నామని స్తానిక ముస్లింలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి నిదలు కేటాయిస్తేనే నిర్మాణపు పనులు పూర్తవుతాయని గ్రామ జమా మసీదు కమిటి అధ్యక్షులు సదర్ మదీనా, మండల మైనార్టీ నాయకులు గౌస్‌పాషా అన్నారు. ఈ విషయంలో వైరా శాసనసబ్యులు లావుడ్యా రాములునాయక్ చొరవ చూపి నిదులు మంజూరి అయ్యేలా చూడాలని కబరి స్తాన్ నిర్మాణం పూర్తయితే ఎంతో ప్రయోజకరంగా ఉంటుందని తెలిపారు.

# కమ్యూనిస్టులు కెసిఆర్ వెంటనే ఉంటాం: తమ్మినేని

*-బిజెపి దేశశంలో కుల చిచ్చు రేపుతుంది -సీట్ల కోసం మేము పోటీపడం-జగన్‌కు బిజెపి ఎదిరించే ధైర్యం లేదు*

వైరా, మార్చి22,ప్రభాతవార్త:



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేవళ్ళను అడ్డుపెట్టుకొని దేశంలో కులమత చిచ్చురేపుతుందని రాష్ట్ర సిపిఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. వైరాలోని మధిర క్రాస్ రోడ్డులో సిపిఎం నాయకులు బొంతు రాంబాబు అధ్యక్షతన జరిగిన జన చైతన్య యాత్ర సభలో ఆయన మాట్లాడుతూ ఒకే దేశం ఒకే పన్ను ఒకే ఎన్నిక ఉండాలని, ఎందుకు కోరుకోవడం లేదని ప్రశ్నించారు. దేశంలో కుల వ్యవస్థను పున: ప్రతిష్టించాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. అగ్రవర్ణాల ఆదిపత్యమే బిజెపి పార్టీ సిద్ధాంతమని మండిపడ్డారు. మరోసారి బిజెపి ప్రభుత్వం దేశంలో అధికారంలోకి వసేనత మత ఘర్షణలు పెరుగుతాయని అన్నారు. అందుకే బిజెపిని రాష్ట్రంలో అడుగుపెట్టనీయమని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీతో కమ్యూనిస్టులు కలిసి నడుస్తామని ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మాకు కేటాయించే సీట్లపై ఇప్పటివరకు ఇలాంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. సీట్ల కేటాయింపుల వలన బిఆర్ఎస్ పార్టీలో రాజకీయ ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశ్యంతో ఆ పార్టీ కొంతకాలం వేచిచూసే దూరంలో ఉందనానననరు. బిజెపి వ్యతిరేకంగా ఉండే అంశంతో పాటుప్రజా సమస్యల పరిష్కారంలో బిఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఆ పార్టీపై కూడా పోరాటం చేసేందుకు సిపిఎం పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో నాయకుడు జంక్షన్‌లో ఉన్నాడని పొంగులేటి శ్రీనివాసరెడ్డిని పరోక్షంగా విమర్శించారు. జిల్లాలో ఉన్న రాజకీయ పార్టీలు స్నేహపూర్వక వాతావరణంలో పనిచేసుకుంటున్నాయని చెప్పారు. ద్వేషపూరిత వాతావరణంలో ఉన్న బిజెపి పార్టీలో ఆ నాయకుడు చేరి జిల్లాకు నష్టం చేయవద్దని హితం పలికారు. పక్క రాష్ట్రంలో ఏపి సిఎం జగన్మోహన్‌రెడ్డికి బిజెపి పార్టీ ఎదిరించే ధైర్యం లేదన్నారు. ఆయనపై కేసులు ఉండటంతో కేంద్ర ప్రభుత్వానికి బిజెపి పార్టీకి జగన్‌రెడ్డి భయపడుతున్నారని ఎద్దేవ చేశారు. సిఎం కెసిఆర్ కుమార్తెతో పాటు రాష్ట్ర మంత్రులపై ఈడి సిపిఐ దాడులు చేస్తున్న కెసిఆర్ మాత్రం బిజెపిని వ్యతిరేకిసూనత పోరాడుతున్నారని స్పష్టం చేశారు. బిజెపిని వ్యతిరేకిసునతన్న సిఎం కెసిఆర్‌కు పార్టీ సభ పూర్వకంగా అభినందనలు తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు బిజెపి ఓటమి మా ఎర్రజెండాల పుణ్యమే అని ప్రతిఒక్కరికి తెలుసన్నారు. వచ్చే ఎన్నికల్లో సిపిఎం, సిపిఐ పార్టీలు కెసిఆర్‌తో కలిసి పనిచేస్తాయని మరోసారి స్పష్టం చేశారు. పొత్తుల్లో భాగంగా సిపిఎం అడిగే స్థానాలను సిపిఐ అడగకూడదని సిపిఐ కోరే స్థానాలను సిపిఎం అడగవద్దని, ఇప్పటికే స్పష్టమైన నిర్ణయానికి వచ్చామని సిపిఎం, సిపిఐ పార్టీ అగ్ర నాయకత్వం కలిసి నిర్ణయం తీసుకుందని అన్నారు. సిపిఎం జన చైతన్య యాత్రకు వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, సిపిఐ నాయకులు ఎర్రబాబు, యామాల గోపాలరావు, తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్‌రావు, నున్నా నాగేశ్వరరావు, కళ్యాణ వెంకటేశ్వరరావు, సాయిబాబా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ, నియోజకవర్గ నాయకులు భూక్యా వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

మరిపెడ, మార్చి22, ప్రభాతవార్త

శోభకృత నామ సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటి కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే నిద్రలేచి తలస్నానాలు ఆచరించి ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు ఏర్పాటు చేసుకున్నారు. తమ ఇష్టదైవాలకు షడ్రుచులతో కూడిన పిండివంటలను నైవేద్యంగా సమర్పించారు. ఉగాదిపచ్చడి తయారుచేసి ఇంటిల్లిపాది తీసుకున్నారు. ఆలయాల్లో అర్చకులు పంచాంగాన్ని చదివి వినిపించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని రైతులు పూజలు చేశారు.




## వైరాలో ఘనంగా ఉగాది వేడుకలు



వైరా, మార్చి22,ప్రభాతవార్త:

తెలుగు సంవత్సరాది శ్రీశుభోక్రుత నామ సంవత్సరం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైరాలోని వరసిద్ధి వినాయక మందిరం, శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రంలో సాయిబాబా మందిరంలో, శ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో, వేద పాఠశాలలో ఉగాది పురస్కరించుకొని అభిషేకాలు నిర్వహించి ఉగాది పచ్చడిని భక్తులకు అందించి పంచాంగ శ్రవణం నిర్వహించారు. అయ్యప్ప క్షేత్రంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. శాంతినగర్, అభయ ఆంజనేయ దేవాలయంలో విడిజి2 నంబూరు మధు, విజయరాణి దంపతులు పూజలు నిర్వహించారు. అదేవిధంగా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ తమ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రేస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఉగాది వేడుకలు నిర్వహించారు. ప్రజలందరూ ఈ సంవత్సరం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. వరసిద్ధివినాయక మందిరంలో 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అనంతరామయ్య, సెక్రటరీ రంగా సత్యానారాయణ, మాదినేని లక్ష్మీనారాయణ, మోదుగు లక్ష్మయ్య, పులి కృష్ణార్జునరావు, పోలా వేణు తదితరులు పాల్గొన్నారు.

## రాములునాయక్‌కు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు



వైరా, మార్చి22,ప్రభాతవార్త:

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్‌కి ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛం ఇచ్చి శోభకృత నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకంక్షలు తెలిపిన వారిలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, డాక్టర్ కాపా మురళికృష్ణ, సీనియర్ నాయకులు కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, సీనియర్ నాయకులు చింతనిప్పు మురళి, మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బీబా, వైరా రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, వైరా పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోటపోతుల సురేష్, పట్టణ నాయకులు కర్నాటి హనుమంతరావు, ఏదునూరి శ్రీను, దాసరి శ్రీను, ఫణితి సురేష్, నందిగామ మనోహర్, షేక్ అక్బర్, షేక్ మీరా, వేముల రవి, షేక్ ఉస్మాన్ తదితరులు ఉన్నారు.




# నా రాజకీయ గురువు తమ్మినేని: సండ్ర -నా ప్రియ శిష్యుడు సండ్ర: తమ్మినేని

## రెండు దశాబ్దాల నేపథ్యంలో గురు శిష్యుల బంధాన్ని గుర్తు చేసుకున్న నాయకులు

తల్లాడ, మార్చి 22, ప్రభాతవార్త

నా ప్రియ శిష్యుడు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వ్యాఖ్యానించగా, నా రాజకీయ గురువు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వ్యాఖ్యానించడం ఆసక్తికరంగా మారింది. సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా వరంగల్ జిల్లాలో ప్రారంభించిన బస్సు చైతన్య యాత్ర మంగళవారం రాత్రి తల్లాడకు చేరుకుంది. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతుండగా ఎమ్మెల్యే సండ్ర యాత్రకు సంఘీభావం తెలపటం కోసం వేదికపైకి రాగా, తమ్మినేని ఆహ్వానించగా సండ్ర శాలువాతో సత్కరించారు. అనంతరం సండ్ర మాట్లాడుతూ నా రాజకీయ గురువు తమ్మినేని వీరభద్రం చేపట్టిన యాత్ర విజయవంతం కావాలని, కేంద్రంలోని మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఇద్దరు నాయకులు తీవ్రస్థాయిలో దుమ్మెత్తిపోశారు. తెలంగాణలో పేద ప్రజల కన్నీళ్ళు తెప్పించే చర్యలకు కేసీఆర్ పాల్పడితే సిపిఎం సహించదని వ్యాఖ్యానించగా తెలంగాణ ప్రభుత్వం ఎంతో



ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన దళితబంధు కార్యక్రమానికి సంబంధించి తమ్మినేని వీరభద్రం చేసిన సిఫారసులను కేసీఆర్ ఆమోదించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా సండ్ర రెండు దశాబ్దాల క్రితం సిపిఎంకు రెడ్ సెల్యూట్ చెప్పి, డి లిమిటేషన్‌లో సత్తుపల్లి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిగా మూడు సార్లు విజయం సాధించి టీఆర్ఎస్ తీర్థం తీసుకున్న విషయం తెలిసిందే. తమ్మినేని, సండ్ర కలయికపై ఎన్నో వాదలను వినిపిస్తున్నాయి. ఇటీవల మునుగోడు ఉప ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించటం కోసం లౌకికవాదులు ఏకం కావాలనే పిలుపులో భాగంగా సిపిఎం, సిపిఐ ఓట్ల వల్లే చావు తప్పి కన్ను లొట్ట పోయిన చందంగా టీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించడం జరిగిందని, అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో సిపిఎం, సిపిఐ ఓట్లు కీలకంగా మారనున్నాయనే భావనతో కేసీఆర్ తమ్మినేని యాత్రకు సంఘీభావం తెలపటం కోసం స్థానిక శ్రేణులకు ఆదేశాలివ్వటం వల్లే కలుస్తున్నారనే భావనను కొందరు వ్యక్తం చేస్తుండగా మరి కొందరు జిల్లాలో పదవులు అనుభవించిన వారిలో సిపిఎం నుండి వెళ్ళినవారే ఉన్నారని వారు సిపిఎంకు ఎలా సహకరిస్తారని గుసగుసలు వినవిస్తుండగా ఎన్నికల ఏడాది కావడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయని మరి కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. తమ్మినేని, సండ్ర కలయికల ద్వారా మాట్లాడే తీరు చూస్తే వారి ఆహాభావాల్లో పెద్ద మార్పు లేదని, కడుపులో లేనిది, కౌగలించుకుంటే వస్తుందా అని సీనియర్ నేత వ్యాఖ్యానించగా, ఏది ఏమైనా గురు శిష్యుల కలయిక ఎంత వరకు లాభిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

# దేశాన్ని పాలించిన రాజులలో గొప్పవాడు 'శాలివాహనుడు'

## జయంతి వేడుకలలో సేవా అధ్యక్షుడు డా. రవి శంకర్

సత్తుపల్లి,మార్చి 22,ప్రభాతవార్త:

భారత దేశాన్ని పూర్వం పరిపాలించిన రాజులలో గొప్పవాడు శాలివాహనుడని ఈ వీరుని పేరున శాలివాహన శకం ప్రారంభమైందని రాష్ట్ర శాలివాహన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవా అధ్యక్షులు డా.రవి శంకర్, తెలంగాణ కుమ్మరి సంఘం 880/2014 రాష్ట్రశాఖ అధ్యక్షుడు నేదునూరి కనకయ్యలు అన్నారు. విక్రమాధిత్యుడి సైన్యాన్ని సైతం ఆనాడు బహుజనుల కోసం శాలివాహనుడు వీరోచంగా పోరాడి ఓడించి సామ్రాజ్యాన్ని చేజిక్కించుకున్న ధీరోదత్తుడని, విదేశీ రాజుల గుండెల్లో నిద్రపోయిన సింహ స్వప్నమని వారు అన్నారు. శాలివాహనుడి జయంతి సందర్భంగా హైదబాద్ ట్యాంక్ బండ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి శాలివా హన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బుధవారం వారు పాల్గొని



ప్రసంగించారు. శాలివాహనుడు కుమ్మరుల ముద్దు బిడ్డ అని, చారిత్రక పురుషుడని, బహుజనుల స్ఫూర్తి ప్రధాత అని, శాలివాహనుని స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాధికారం చేపట్టాలని వారు పిలుపు నిచ్చారు. కుమ్మరి కులంలో జన్మించిన శాలివాహనుడు భారతదేశాన్ని పరిపాలించడంతో పాటు ఉజ్జయినిని రాజధానిగా చేసుకొని ఉత్తర భారతదేశంలో పాలించిన విక్రమార్కుడిని ఓడించిన భారతదేశం అంతా శాలివాహనుడి ఏలుబడిలోకి వచ్చిందన్నారు. శాతవాహనులు కోటి లింగాలను, ధాన్య కటకంలను, ప్రతిష్ఠపురంను రాజధానులుగా చేసుకొని 400 సంవత్సరాలకు పైగా 32మంది రాజులు పాలించారని, వీరిలో ఆలుడు, గౌతమిపుత్ర శాతకర్ని, పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ని ముఖ్యలని వారు అన్నారు. శాలివాహనుడు 400 వేలకు పైగా పద్యాలు రచించారని రాజ కవి అని కనకయ్య, రవి శంకర్‌లు అన్నారు. కుమ్మరి సామాజిక వర్గానికి చెందిన మహా పురుషులు, శాస్త్రవేత్తలు, రచయితలు వర్ధంతులు, జయంతిలు నిర్వహణలు బీసీ వర్గాలలో బహుజనులు భాగస్వామ్యం చేయడానికి కార్యచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. కుమ్మరులు శాలివాహనుని ఆదర్శంగా తీసుకొని ఆత్మ గౌరవంతో హక్కుల సాధనకు ముందుకు సాగాలని రాష్ట్ర టికెవెస్ కార్యదర్శి కొల్లూరు అనీల్ కుమార్ అన్నారు. శాలివాహన జయంతిని, వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు రవి, సంఘం నాయకులు దశరథరావు, రాంమ్మోహన్‌రావు, క్షీరసాగర్ నాగ సుదర్శన్‌రామ్ , వెంకన్న, యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి



సత్తుపల్లి,మార్చి 22,ప్రభాతవార్త:

గత కొద్ది రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు మండల పరిధిలో పలు రకాల పంటలు సాగు చేస్తున్నటువంటి రైతులు పంట చేతికి వచ్చే సమయానికి పంట నష్ట పోయారని ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించే విధంగా సంబంధిత వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజా పంథా డివిజన్ నాయకులు శ్రీనివాస్ శరత్,

అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐకెఎంఎస్) డివిజన్ అధ్యక్షులు నాగిరెడ్డిలు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని రుద్రాక్షిపల్లి పంచాయతీ సత్యంపేట గ్రామంలో గంప కామేష్ అనే రైతు 7ఎకరాలలో సాగు చేసిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. కామేష్ మొక్కజొన్న పంట అకాల వర్షం కారణంగా పంట మొత్తం నేలపాలైందని అప్పులు చేసి సాగు చేసిన పంట చేతికివచ్చే సమానికి అకాల వర్షం కారణంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి సంబంధిత అధికారులచే సర్వే చేయించి మొక్కజొన్న సాగు చేసిన రైతులకు 30 వేల చొప్పున ఇవ్వాలని, మిర్చి, మామిడి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 1 లక్ష చొప్పున ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రైతులు ఆత్మ హత్య చేసుకునే పరిస్థితులు పొంచి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు రైతులు కౌలుకు తీసుకొని సాగు చేశారని ఇటువంటి రైతులను కూడా గుర్తించి ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

## పాలెపు రామారావుకు ఘన సన్మానం

కల్లూరు, మార్చి 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన కల్లూరు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు, చెన్నూరు సొసైటి అధ్యక్షులు పాలెపు రామారావును ఆలయ పురోహితులు, చెన్నూరు శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయ కమిటి ఆధ్వర్యంలో బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## క్యాలెండర్, స్వీట్ బాక్సుల పంపిణి



కల్లూరు, మార్చి 22, ప్రభాతవార్త

శ్రీ శుభకృత నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ అంకిరెడ్డి అనూష - వెంకటరెడ్డి దంపతులు గ్రామ ప్రజలకు క్యాలెండర్, స్వీట్ బాక్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆనందంతో, పాడి పంటలతో వర్ధిల్లాలన్నారు. ఈ శోభకృత్ సంవత్సరంలో అన్ని పార్టదోలి అన్నింటా శుభం జరగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

## బంగారు, వెండి ఆభరణములు బహుకరణ



కల్లూరు, మార్చి 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నూతనంగా నిర్మించిన సందర్భంగా అదే గ్రామానికి చెందిన కందిబండ రాంప్రసాద్ వారి కుటుంబ సమేతంగా బుధవారం స్వామివారికి రెండు లక్షల రూపాయలతో బంగారు సూత్రం, ఒక లక్ష రూపాయలతో తాడు, రూ. 50 వేలతో ఉత్తర జంజాలు గురువారం (నేడు) ఉదయం గం. 8.00లకు శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ వారికి అందజేయనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. యావత్ భక్తులు, ప్రజలు అందరూ శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయానికి విచ్చేసి భగవంతుని దీవెనలు పొందాలని కోరారు.

## యునైసి మృతి పట్ల సండ్ర సంతాపం

కల్లూరు, మార్చి 22, ప్రభాతవార్త



కల్లూరు పట్టణం విద్యానగర్ కాలనీకి చెందిన పెరిక యునైసి (60) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మృతురాలి సోదరులు వెలమర్తి సంజయ్ (అడ్వకేట్), వెలమర్తి నవీన్ (నవీన్ మెడికల్స్)లతో చరవాణి ద్వారా మాట్లాడి ఓదార్చారు. మృతిపట్ల విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, బంధు మిత్రులు, ఉన్నారు.

## నేడు జరిగే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం వాయిదా

తల్లాడ, మార్చి 22, ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరగనున్న జాతీయ పంచాయితీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం వాయిదా వేసినట్లు ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి తెలిపారు. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా వేయటం జరిగిందని తిరిగి నిర్వహించబోయే తేదీని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జట్పిటిసి, కోఆప్షన్ సభ్యులకు త్వరలోనే తెలియపరుస్తామని ఎంపిడిఓ తెలిపారు.

# పేదల సమస్యలు తీర్చే విధంగా పార్టీ కార్యాలయం ఉండాలి: కందాళ

## నేలకొండపల్లిలో ఎమ్మెల్యే నూతన క్యాంప్ కార్యాలయం ప్రారంభం

*నేలకొండపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:*
పేదల సమస్యలు తీర్చే విధంగా పార్టీ కార్యాలయం ఉండాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. నాయకులు జనంలో ఉండాలని జనం కోసం పని చేయాలని ఆయన చెప్పారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి



నందు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే నూతన క్యాంప్ కార్యాలయంను ఆయన ప్రారంభించారు. అంతకు ముందు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డికి స్థానిక మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య నాయకత్వంలో బిఆర్ఎస్ శ్రేణులు, పార్టీ ప్రజా ప్రతినిధులు మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. నూతన క్యాంప్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ జండాను ఆయన ఆవిష్కరించి, క్యాంప్ కార్యాలయంను ప్రారంభించారు. అనంతరం నూతన క్యాంప్ కార్యాలయం నందు



ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డికి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ ఏదైనా పని కోసం ఎవ్వరికి లంచం ఇవ్వాల్సిన పనిలేదని ఆయన చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని ఆయన చెప్పారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. నూతన సంవత్సరంలో ప్రజలు అందరు సుఖశాంతులతో ఉండాలని ఆయన అన్నారు ప్రజలు అందరికి ఉగాది శుభాకాంక్షలు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, సిడిసి నెల్లూరి లీలాప్రసాదు, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, ఎంపిటిసి మెంబర్‌లు శీలం వెంకటలక్ష్మీ, మేళ్ళచెరువు అరుణ, మంగాపురంతండా గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్, నాచేపల్లి గ్రామ సర్పంచ్ మందడపు రాజేష్, అజయతండా గ్రామ సర్పంచ్ బాణోత్ పార్వతి, స్థానిక వివిధ దేవాలయాల చైర్మన్‌లు



రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, కూరాకుల నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, స్థానిక పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కుండా శ్రీనివాసరావు, వెన్నబోయిన శ్రీను, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, అనగాని నర్సింహారావు, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, బచ్చలకూరి శ్రీనివాసరావు, దేగల నర్సింహారావు, కందరబోయిన భానుప్రసాదు, బాణోత్ శంకర్, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవుల ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి

*నేలకొండపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:*
సిపిఎం నాయకులు అమరజీవులు గుడవర్తి రామయ్య, పాపినేని నారాయణ ఆశయాల సాధన కోసం కార్యకర్తలు ప్రజా సమస్యల పై ఉద్యమించాలని సిపిఎం పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ పిలుపు నిచ్చారు. బుధవారం అనాసాగరం గ్రామం నందు అమరజీవులు గుడవర్తి రామయ్య, పాపినేని నారాయణ 50వ వర్ధంతి సభ ఆగ్రామ సిపిఎం నాయకుడు ఎడ్ల తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. అంతకు ముందు గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఆతర్వాత అమరజీవుల స్థూపం వద్ద చిత్రపటాలకు సిపిఎం పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో బండి రమేష్ మాట్లాడుతూ అమరవీరులు ఆత్మవిశ్వాసం, అంకిత భావంతో పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసారని ఆయన చెప్పారు. బిజేపి మతోన్మాద, కార్పోరేట్ విధానాలను తిప్పి కొట్టేందుకు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో జనచైతన్య యాత్ర నిర్వహిస్తోందని ఆయన చెప్పారు. దీంట్లో భాగంగా ఈ నెల 25వ తేదీన ఉదయం 9గంటలకు నేలకొండపల్లిలో జరిగే బహిరంగసభకు అధిక సంఖ్యలో రైతులు, కూలీలు, కార్మికులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రజా నాట్యమండలి కళాకారులు సాయుధ రైతాంగ పోరాటాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, మధుసూదనరావు, బొడ్డు బాబు, గడిపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందాల స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*
బూర్గంపహాడ్ మండలంలోని బుడ్డగూడెం గ్రామంలో కోడిపందాల స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు బుధవారం నిర్వహించారు. ఈ దాడులలో నలుగురు వ్యక్తులు, 10 మోటార్ సైకిళ్ళు, కొంత నగదు స్వాధీనం చేసుకుని బూర్గంపహాడ్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.



# సిపిఐ ప్రజాపోరుయాత్రను జయప్రదం చేయండి

*నర్సంపేట, మార్చి 22, ప్రభాతవార్త*
సిపిఐ ప్రజా పోరు యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. బుదవారం విభజన హామీలు అమలు చేయాలని జరుగు పోరుయాత్ర వాల్ పోస్టర్లను నర్సంపేట సిపిఐ కార్యాలయం ముందు ఆవిష్కరించిన సందర్భంగా పంజాల రమేష్ మాట్లాడుతూ బయ్యారం ఉక్కు పరిశ్రమ ఖాజిపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగు గిరిజన యూనివర్సిటీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విభజన హామీలు అమలు పరచడంలో వైఫల్యం చెందిందని బిజెపి నాయకులు తెలంగాణకు తీసుకు రావలసిన హామీలను తీసుకురాకుండా భరోసా యాత్రల పేరుతోటి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ప్రజల్ని రెచ్చగొడుతూ ఈ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని చూస్తూ ఉన్నారని అలాంటి వాళ్లకు ఓటు అటడిగే అర్హత లేదని రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇండ్ల పట్టాలిస్తామని చెప్పి డబుల్ బెడ్ రూములు కట్టిస్తామని కట్టివ్వకుండా మూడు రైతులకు పట్టాలు ఇవ్వకుండా సింగరేణి ప్రైవేటీకరణ వైపు తీసుకుపోతూ కార్మిక కర్షక పేద ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్య పూరితమైన పరిపాలన కొనసాగిస్తున్నారని ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజలు రానున్న రోజుల్లో మీ ప్రభుత్వాల భరతం పడతారని ప్రభుత్వాలను పంజాల రమేష్ హెచ్చరించారు.




## 'ఉత్తమ ఉగాది పురస్కారం' అందుకున్న మధుసూదనాచార్యులు



*నేలకొండపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:*
హైదరాబాద్ నందు బుధవారం ఉగాది పర్వదినం వేడుకలను పురస్కరించుకుని నేలకొండపల్లి గ్రామంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రధాన అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న తూపురాణి మధుసూదనాచార్యులు 'ఉత్తమ ఉగాది పురస్కారాన్ని దక్కించుకున్నారు. ఈ పురస్కారాన్ని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కే.ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు అందుకున్నారు. శ్రీవైష్ణవ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా, అర్చక సంఘం సహాయ కార్యదర్శిగా తూపురాణి మధుసూదనాచార్యులు భాద్యతలు నిర్వహిస్తున్నారు. అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులకు ఉగాది ఉత్తమ పురస్కారం లభించడం పట్ల శ్రీవైష్టవ సేవా సంఘం, అర్చక సంఘం ప్రతినిధులు తమ హర్షం ప్రకటించారు.

## జనచైతన్య యాత్ర రథం ప్రారంభం




*నేలకొండపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:*
బిజేపి మతోన్మాద, కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర సిపిఎం పార్టీ చేపట్టిన జనచైతన్య యాత్రలో భాగంగా ఈ నెల 25వ తేదీన నేలకొండపల్లి నందు జరుగనున్న బహిరంగసభను విజయవంతం చేయాలని కోరుతూ నేలకొండపల్లి నందు బుధవారం జనచైతన్య యాత్ర రధాన్ని స్థానిక మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేవి రామిరెడ్డి మాట్లాడుతూ రైతులు, కూలీలు, కార్మికులు, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో బహిరంగసభలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, మందడపు మరళీకృష్ణ, పాపినేని వెంకటేశ్వర్లు, బొడ్డు బాబు, మహేష్ , అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక



*ముదిగొండ,మార్చి 22, ప్రభాతవార్త :*
మండల అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ కమిటీ ఎన్నికలు ఉగాది పర్వదినాన బౌద్దస్థూపం దగ్గర గురువారం నిర్వహించారు. ఈ అసోసియేషన్ కమిటీ ఎన్నికకు జిల్లా అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ బాధ్యులు పోటు శ్రీధర్, సుధాకర్‌ల ఆధ్వర్యంలో ముదిగొండ మండల కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా రాగం జనార్ధన్, ఉపాధ్యక్షునిగా బెల్లంకొండ ఆంజనేయులు, ఆర్గనైజర్ సలహాదానిగా సయ్యద్ అస్లాం, కోర్ కమిటీ సభ్యులుగా గొట్టేముక్కల మధు, వడ్డబోయిన వెంకటేశ్వర్లులను ఏకగ్రీవంగా ముదిగొండ మండల కమిటీ ఎన్నుకోన్నారు.

# ప్రారంభమైన వసంతపక్ష పుష్కరోత్సవములు

**-భద్రాద్రి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ప్రారంభించిన అర్చకులు**

**-రామాలయంలో ఘనంగా ఉగాది పండుగ వేడుకలు**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో బుధవారం వసంతపక్ష పుష్కరోత్సవములు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం తెల్లవారుజామున 4 గంటలకు శ్రీవారి సన్నిధ తాళాలు తెరిచి సుప్రభాతం సేవ నిర్వహించారు. 6 గంటలకు సేవాకాలం చేసి, 6.30 గంటలకు నివేదన, మంగళశాసనము చాతమరచేసి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఉదయం 7 గంటలకు శ్రీసీతారామలక్ష్మణ దివ్య ఉత్సవమూర్తులను చిత్రకూట మండపం వద్దకు తీసుకుని వచ్చి ఉత్పవాంగస్నపవము అనగా నవకలశ స్నపనం చేసి వసంతపక్ష పుష్కర ఉత్సవమునకు విశ్వక్సేన పూజ, కర్మది : పుణ్యాహవాచన, పరిషద్దక్షిణ, రక్షా సూత్రం ఋత్విగ్గరణం అనగా 108 శ్రీమద్రామాయణ పారాయణ దారులకు, ఆచార్య, బ్రహ్మ ఋత్విక్కులకు దీక్షా రక్షా బంధనము, దీక్షా వస్త్ర బహూకరణ చేశారు. శ్రీ స్వామి వారు నూతన యాగశాల ప్రవేశమునకు బయలుదేరే ముందు ఓంకార శ్రీరామజయ ధ్వజాన్ని శ్రీమాన్ గుదిమెళ్ళ కృష్ణమాచార్య స్వామి ఓంకారధ్వజారోహణ చేసి శ్రీస్వామి వారికి నూతన యాగశాల వద్దకు తీసుకుని వచ్చి వాస్తు పూజ, వాస్తుహోమం, వాస్తులు పర్యగ్ని కరణం చేయగా శ్రీసీతారామలక్ష్మణ ఉత్సవ



మూర్తులకు ఘనంగా యాలశాల ప్రవేశం జరిగింది. అనంతరం శ్రీస్వామి వారి చిత్రకూట మండపంకు వేంచేయగా ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా సామూహిక సంక్షేప రామాయణ పారాయణ జరిపి హారతి సమర్పించారు. తిరిగి శ్రీస్వామి వారు అంతరాలయం ప్రదేశం వద్దకు చేరారు. అదేవిధంగా బుధవారం ఉగాది పండుగను పురస్కరించుకుని దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు షడ్రుచుల మిశ్రమాన్ని పంపిణీ చేశారు. అదేవిధంగా నేటి నుండి అనగా గురువారం నుండి ఈ నెల 29వ తేదీ (బుధవారం) వరకు జరిగే పూజా కైంకర్యాలను వైదిక కమిటీ వెల్లడించింది. ఉదయం 7 గంటలకు తిరువారాధన, సేవాకాలం, తీర్థ గోష్టి, 8,30 గంటలకు శ్రీరామయణ మహాక్రతువు, (చతుర్వేదహవనములు, శ్రీ రామయణ హవనము, శ్రీ రామ షడక్షరీ, నారాయణ అష్టాక్షరీ మంత్ర హోమములు, 11 గంటలకు సంక్షేప రామాయణ సామూహిక పారాయణము, 11.30 గంటలకు నిత్య పూర్ణాహుతి, పురోడాశ, ప్రసాద వినియోగం నిర్వహించబడునని తెలిపారు. అదేవిధంగా సాయంత్రం 5.30 నిమిషాలకు శ్రీ విష్ణు సహస్రనామస్తోత్ర సామూహిక పారాయణము 6 గంటలు శ్రీ రామయణ మహాక్రతుహోమములు, రాత్రి 7 గంటలకు వేదిక వద్ద శ్రీరామయణ ప్రవచనము, రాత్రి 8 గంటలకు నిత్య పూర్ణాహుతి, ఆవధారయల, ప్రసాద వినియోగము నిర్వహించ బడునని వెల్లడించారు. దేవస్థానంలోని ఇష్టియాగశాల వద్ద శ్రీరామాయణ మహా క్రతువులో అంతర్భాగముగా గురువారం హాయగ్రీవేష్టి యాగం నిర్వహించబడునని తెలియజేశారు. ఈ యాగంలో పాల్గొనుట వలన జ్ఞానసిద్ధికై, సకల విద్యాప్రాప్తి కలుగుతుందని వేద పండితుల వాంఛ.



## రామయ్య కళ్యాణానికి రండి..

**-సీఎం కేసిఆర్ ఆహ్వాన పత్రిక అందజేసిన ఇంద్రకరణ్‌రెడ్డి**

**-గవర్నర్ తమిళసైకు రామయ్య ఆహ్వానపత్రిక అందజేసిన ఈవో రమాదేవీ**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 22వ తేదీ నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు జరిగే వసంతపక్ష పుష్క రోత్సవములలో




అత్యంత కీలక ఘట్టాలైన 30వ తేదీన జరిగే శ్రీరామనవమి (శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం)లకు స్వాగతం పలుకుతూ బుధవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు స్వాగతం పలికారు. ముందుగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయ కార్యనిర్వహణాధికారి రమాదేవీ తన సిబ్బందితో పాటు వేదపండితులతో కలిసి హైద్రాబాద్‌లోని దేవాదాయ శాఖ మంత్రిని కలిశారు. అక్కడ నుండి దేవాదాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ప్రగతిభవన్‌లోని ముఖ్యమంత్రి కేసిఆర్ ఇంటి వద్దకు చేరుకున్నారు. ముఖ్యమంత్రి దంపతులను శాలువాతో సత్కరించి వేదపండితులు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఈనెల 30వ తారీఖున జరగబోయే శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి విచ్చేయవలసిందిగా దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కోరుతూ స్వామి వారి లఘ్నుపత్రికను అందజేశారు. అనంతరం దేవస్థాన కార్యనిర్వహణాధికారి రమాదేవీ, సిబ్బంది, వేదపండితులు రాజ్‌భవన్‌లోని గవర్నర్ వద్దకు చేరుకుని గవర్నర్‌ను శాలువాతో సత్కరించి మెమోంటోను శ్రీసీతారామచంద్రస్వామి వారి మెమోంటోను అందజేసి వేదాశీర్వచనం అందజేశారు. 31వ తారీఖున నిర్వహించే శ్రీరామ దశమి (శ్రీరామ సామ్రాజ్య పుష్కర పట్టాభిషేకోత్సవము) కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా ఆహ్వానం పలుకుతూ స్వామి వారి లఘ్నుపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో వెంట ఈవో సీసీ అనిల్‌కుమార్, అర్చకస్వాములు ఉన్నారు.

## భద్రాద్రి సాయినాధుడికి రూ.44లక్షల స్వర్ణ రుద్రాక్ష మాల అలంకరణ

**-అలంకరణోత్సవానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ డా.వినీత్**

**భద్రాచలం ప్రభాతవార్త:**
జూనియర్ కళాశాల సెంటర్‌లోని శ్రీ సాయిబాబా వారి మందిరంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బాబా వారికి ఉదయం అభిషేకం అర్చన జరిపారు. ఆలయంలోపల పూలాలంకరణ



చేశారు. రూ.44లక్షలతో తయారు చేయించిన స్వర్ణ రుద్రాక్ష మాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ వినీత్ జి దంపతులు, మాజీ అధ్యక్షులు కురిచేటి శ్రీనివాసరావు దంపతలు చేతుల మీదుగా సాయిబాబా వారికి అలంకరించారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎస్పీని అర్చకులు వరి వట్టం కట్టి సన్నాయి మేళంతో ఆలయ సభ్యులందరూ కలిసి ఆలయంలోనికి ఆహ్వానించారు. ప్రధాన ద్వారం వద్ద రుద్రాక్ష మాలను తలపై పెట్టుకుని ఎస్పీ దంపతులు బాబాకు ప్రదక్షిణ చేశారు. అర్చకులు ఎస్పీ దంపతులకు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ అధ్యక్షులు శాలువా పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారా యణ మూర్తి, ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ, కోశాధికారి కుంచాల రమేష్, చారుగుండ్ల సుబ్రహ్మణ్యం, అబ్బి శ్రీనివాసరావు, కొమ్మనాపల్లి వెంకటరమణ, మందరపు నాగరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మనసిక ఉల్లాసాన్ని క్రీడలు దోహదం

**-డా.తెల్లం వెంకట్రావు**

**చర్ల, ప్రభాతవార్త :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో బుధవారంం చర్ల, దుమ్ముగూడెం క్రీడాకారులని ప్రోత్సహించడం కొరకు టెన్నిస్ బాల్‌తో క్రికెట్ టోర్నమెంట్ రాళ్లగూడెంలో నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ ప్రారంభించడానికి ముఖ్యఅతిధిగా డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. డాక్టర్ వెంకట్రావు మాట్లాడు తూ.. క్రీడలు మనకి ఎంతో ఉత్తేజాన్ని, మనిషికి ఆరోగ్యాన్ని,మానసిక ఉల్లాసాన్ని దోహదపడతాయని అన్నారు. ఈ టోర్నమెంట్‌కి మొదటి బహుమతి ప్రధానోత్సవం క్రింద రూ.25వేలు మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రెండవ బహుమతి ప్రధానోత్సవం క్రింద రూ.15వేలు భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు అందచేయనున్నారు. క్రీడాకారులని మరింత ప్రోత్సాహించడం కోసం మరిన్ని క్రీడాలు నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవాబ్ చర్ల, దుమ్ముగూడెం క్రీడాకారులు, వెంకట్రావు అభిమానులు పాల్గొన్నారు.

# నేడు అమరత్వ దినాన్ని ఘనంగా నిర్వహించండి

**-సీపీఐ(మావోయిస్టు) ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ**

**చర్ల, ప్రభాతవార్త :**
మార్చి 23న భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 91వ అమరత్వ దినాన్ని సామ్రాజ్యవాద వ్యతిరేక దినంగా పాటిస్తూ ఏరియాల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ పేరిట బుధవారం



పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా పోరాటాలు బద్దలయ్యాయని, భారతదేశంలో వలసవాదులకు వ్యతిరేకంగా పోరాడిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను మార్చి 23న బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీసిందని, వీరి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం, మార్చి 23న సామ్రాజ్య వ్యతిరేక దినంగా జరుపుకుంటున్నామని అన్నారు. దేశంలో బిజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలపై బలవంతంగా భారాలు మోపుతుందని అన్నారు. అదానీ, అంబానీ, టాటా బిర్లా పెట్టుబడి దారులకు దేశ సంపదనను దార పోస్తుందని విమర్శించారు. అభివృద్ధి పేరుతో పథకం ప్రకారం సామ్రాజ్యవాద తొత్తులైన మోదీ, అమిత్‌షాలు, మన సంపదలను, వనరులను ఉచితంగా అప్పగిస్తున్నారని విమర్శించింది. హరితహారం పేరుతో సాగు భూములను, కబ్జా చేసి రైతాం గానికి ఎటువంటి పరిహారం చెల్లి ంచకుండా ఫారెస్టు అధికారులను రైతులపైకి ఉసిగొల్పుతుంది కేసిఆర్ ప్రభుత్వం అని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్స రాలు పూర్తి అయినప్పటికి దేశంలో ఇప్పటికే భూస్వామ్య పాలననే నడుస్తుందని, కావున సంపూర్ణ స్వాతంత్ర్యానికై సామ్రాజ్య వాదులను తరిమి మన దేశ సంపదను కాపాడుక ోవాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్య వాదం నశించాలి .. ఉక్రెయిన్ ప్రజలపై జరుగుతున్న యుద్దాన్ని నిలిపివేయాలని మోదీ, అమిత్‌షాల దిష్టిబొమ్మలను తగలబెట్టాలని, సామాజ్రవాద దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని, భారత కమ్యూనిస్టు పార్టీ (మావో యిస్టు) జిందాబాద్, నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలని ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొని ఉంది.